# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జన శ్రేయస్సే మా ధ్యేయం



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 133 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజిలు : 8, వెల రూ. 5, మంగళవారం - 27 - ఆగస్టు - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad


## ఏపీని హడలెత్తిస్తున్న మంకీఫాక్స్..

వ్యాధి వ్యాప్తిని అడ్డుకునేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలకు ఉప్రక్రమించింది.

దేశంలో మంకీఫాక్స్?కేసులు పెరుగుతున్నందున ఏపీ ప్రభుత్వం ఈ నిర్ణయం




ప్రపంచవాప్తంగా హడలెత్తిస్తున్న మంకీఫాక్స్ ?వ్యాధి వ్యాప్తిని అడ్డుకునేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలకు ఉప్రక్రమించింది.

## '123 ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు కేటాయించినా..!': మమత సర్కార్

రాష్ట్రంలో 48,600 అత్యాచారం, పోక్సో కేసులు

'మహిళలు, బాలికలకు భద్రతా చర్యలు అమలు చేయడంలో బెంగాల్ ప్రభుత్వం విఫలమైంది.

బాధిత మహిళలకు తక్షణ సాయం అందించడంలో ఈ సేవలు ఎంతో అవసరం.




వైద్య విద్యార్థినిపై హత్యాచార ఘటన నేపథ్యంలో మహిళల భద్రతకు సంబంధించి బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీకి రాసిన లేఖపై కేంద్రం ఘాటుగా స్పందించింది. మమత సర్కార్ మహిళల భద్రత విషయంలో వైఫల్యం చెందిందని కేంద్ర మహిళా, శిశుసంక్షేమశాఖ మంత్రి అన్నపూర్ణ దేవి మండిపడ్డారు. మిగతా..2లో

## ఇండియా ప్రతిపక్ష కూటమి దుష్ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లింది




- 2014లో నిర్వహించిన సభ్యత్వ నమోదు ఆన్ లైన్‌లో మొదటిసారిగా ప్రవేశపెట్టామన్నారు.
- చైనాకు సంబంధించిన కమ్యూనిస్టు పార్టీ ప్రపంచంలోనే తొమ్మిది కోట్ల మంది
- భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, బీజేపీ దేశానికి సేవ చేసే అంశాలు,

రాజమండ్రి: బీజేపీ తెలుగు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున

## చంద్రబాబు సరికొత్త వ్యూహం..

- చంద్రబాబు నాయుడు తాజాగా తెలంగాణ పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు.
- ఎన్నికల్లో ఏపీలో ఘన విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ..
- తెలంగాణలో పూర్వ వైభవం కోసం ప్రయత్నిస్తోందా
- తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీకి బలమైన క్యాడర్ ఉండేది.
- తెలంగాణలో టీడీపీ మళ్లీ పూర్వ వైభవం సాధిస్తుందనే చర్చ జోరుగా




హైదరాబాద్ : ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఏపీలో ఘన విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ.. పక్క రాష్ట్రం తెలంగాణలో పూర్వ వైభవం కోసం ప్రయత్నిస్తోందా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. రాష్ట్ర విభజన తర్వాత 2014లో ఏపీలో టీడీపీ అధికారంలోకి రావడంతో.. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాయి. తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీకి బలమైన క్యాడర్ ఉండేది. పార్టీ అధినేత చంద్రబాబు 2014లో ఆంధ్రప్రదేశ్‌పై ఎక్కువ దృష్టి కేంద్రీకరించడంతో తెలంగాణలో క్యాడర్ పక్కపార్టీల్లోకి వెళ్లిపోయారు. ఎప్పటినుంచో పార్టీని అంటిపెట్టుకున్ని ఉన్న నాయకులు మినహా.. మిగతా నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వరుసగా తెలంగాణలో పదేళ్లపాటు బీఆర్ఎస్ అధికారంలో ఉండటంతో టీడీపీ బలపడితే తమకు ఇబ్బందులు ఉంటాయనే ఉద్దేశంతో కేసీఆర్ తెలుగుదేశం పార్టీని ఎదుగుదలను పరోక్షంగా అడ్డుకున్నారు. పదేళ్ల తరువాత పరిస్థితులు తారుమారయ్యాయి. ప్రస్తుతం బీఆర్ఎస్ తెలంగాణలో బలహీనపడుతోంది. ఈ క్రమంలో మళ్లీ పూర్వ వైభవం సాధించేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సరికొత్త వ్యూహంతో ముందుకెళ్తున్నారు.

సీఎం రేవంత్, మంత్రులపై మహేశ్వర రెడ్డి నిప్పులు

చంద్రబాబు నాయుడు తాజాగా తెలంగాణ పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. నెలలో రెండు సార్లు తెలంగాణ పరిస్థితిపై సమీక్షిస్తానని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు శ్రేణులు సిద్ధం కావాలంటూ పిలుపునిచ్చారు. 2014 తర్వాత ఏపీపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించడంతో తెలంగాణపై అధినేత ఫోకస్ తగ్గించారు. ఇక 2019 తర్వాత ఏపీలో ప్రతిపక్షంలో ఉండటంతో అక్కడ పార్టీని బలోపేతం చేసుకుని 2024 ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా ముందుకెళ్లారు. దీంతో టీడీపీ కూటమి ఏపీలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. మిగతా..2లో

## 140 కోట్ల మందికి ఆరు పతకాలే వచ్చాయి..!




రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తామని తెలిపారు.

వచ్చే 10 నుంచి 15 రోజుల్లో రాష్ట్రంలోని అన్ని వర్సిటీలకు వీసీలను నియమిస్తామని స్పష్టం

140 కోట్ల జనాభా ఉన్న భారత్ ఒలింపిక్స్ లో ఆరు పతకాలే వచ్చాయన్నారు.

విద్యకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠ శాలలను నిర్మిస్తామని తెలిపారు. ఈ ఏడాదిలోనే 100 నియోజ కవర్గాల్లో రెసిడెన్షియల్ మిగతా..2లో




## సినర్జిన్ కంపెనీ ప్రమాద బాధితులకు పరిహారం అందజేత

- ఈ ఘటనలో చనిపోయిన ముగ్గురు కార్మికులకు ఒక్కో కార్మికుడికి రూ.1 కోటి చొప్పున
- వైద్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.
- సినర్జిన్ ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో చనిపోయిన వారికి పరిహారం ప్రభుత్వం మిగతా..2లో

## దేశ వ్యాప్తంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




- దక్షిణాదిలోనూ జన్మాష్టమి వేడుకలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి.
- మూడు రోజుల పాటు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఇస్కాన్ టెంపుల్ నిర్వహించనుంది.
- 108 రకాల నైవేద్యాలతో ఇస్కాన్ టెంపుల్‌లో జన్మాష్టమి వేడుకలు..

విజయవాడ: దేశ వ్యాప్తంగా నేడు

## నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం

- ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం
- 35 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయబో తున్నామని ఆయన
- "మా ప్రభుత్వం కష్టపడి చదువుతున్న విద్యార్థుల కోసం పని చేస్తోంది
- మెయిన్స్‌కు అర్హత సాధించిన 135 మందికి రూ.1 లక్ష చొప్పున చెక్కులను పంపిణీ
- 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అథ్లెట్లకు పతకాలు వచ్చేలా కృషి చేస్తున్నామని సీఎం
- మా కోసం మేము పని చేయము.
- ఉత్తీర్ణులైతే మళ్లీ ఆర్థికసాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన వివరించారు.




హైదరాబాద్: నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. 90 రోజుల్లో 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశామని, మరో 35 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయబోతున్నామని ఆయన ప్రకటించారు. సరైన సమయంలో నోటిఫికేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

## త్వరలోనే చెత్త పన్ను రద్దు..

- వైసీపీ ప్రభుత్వంలో మున్సిపల్ శాఖల వ్యవస్థలన్నీ అస్తవ్యస్తమయ్యాయని అన్నారు.
- గత ప్రభుత్వం తీసుకొచ్చిన చెత్తపన్నును కూడా త్వరలోనే రద్దు చేస్తామని
- సెప్టెంబర్ చివరి నాటికి టీడీఆర్ బాండ్ల అక్రమాలను తేలుస్తామని స్పష్టం

ఏపీ మంత్రి నారాయణ కీలక వ్యాఖ్యలు




అమరావతి : వైసీపీ పాలనలో అవినీతి కొత్త పుంతలు తొక్కిందని మంత్రి నారాయణ అన్నారు. టీడీఆర్ బాండ్ల రూపంలో రూ.వేల కోట్లు పక్కదారి పట్టాయని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో మున్సిపల్ శాఖల వ్యవస్థలన్నీ అస్తవ్యస్తమయ్యాయని

## ప్రస్తుతం రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వమే ఉందని..




- సోమిరెడ్డి అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు.
- సోమిరెడ్డి రూ.3 లక్షలు డిమాండ్ చేశారని బీజేపీ నేత
- అధికారంలో ఉన్నప్పుడు బెదిరించడం, అధికారంలో లేనప్పుడు బ్లాక్‌మెయిల్ చేయడం సోమిరెడ్డి నైజమని

సర్వేపల్లి టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి మిగతా..2లో

## మోదీ లీడ్ క్యాంపెయినర్‌గా 40 మందితో బీజేపీ లిస్ట్




ఎంపీ కంగనా రనౌత్‌కు ఊహించని షాకిచ్చిన సొంత పార్టీ బీజేపీ

తొలి విడత ప్రచారంలో పాల్గొనే 40 మంది స్టార్ క్యాంపెయినర్ల జాబాతను

జమ్మూకశ్మీర్ లీడ్ క్యాంపెయిర్‌గా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరి, జేపీ నడ్డా తదితరులు సైతం

న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే 15 మంది అభ్యర్థుల తొలి జాబితాను సోమవారంనాడు విడుదల చేసిన బీజేపీ తొలి విడత ప్రచారంలో పాల్గొనే 40 మంది స్టార్ క్యాంపెయినర్ల జాబాతను కూడా విడుదల చేసింది. ఆ ప్రకారం జమ్మూకశ్మీర్ లీడ్ క్యాంపెయిర్‌గా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉంటారు. మిగతా..2లో

## 35 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ

- ప్రభుత్వం ఏర్పాటైన 90 రోజుల్లోనే 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు
- వచ్చే ఏడాది నుంచి 20 వేల మందికి శిక్షణ ఇస్తాం.
- రాష్ట్ర వ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో 25 నుంచి 30 ఎకరాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తాం.
- రాష్ట్ర చరిత్రలో అభ్యర్థులకు ఇలా సాయం చేయడం మొదటిసారి అన్నారు.



హైదరాబాద్: నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన 90 రోజుల్లోనే 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశామన్నారు.

మరో 35 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయబోతున్నట్లు చెప్పారు.

రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. సచివాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు రేవంత్ చెక్కులు అందజేశారు. ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణత సాధించిన 135 మంది అభ్యర్థులకు ఒక్కొక్కరికీ రూ. లక్ష చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. రాష్ట్రం నుంచి అత్యధికంగా సివిల్ సర్వెంట్లు రావాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. మిగతా..2లో

# ప్రస్తుతం రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వమే ఉందని..

మొదటి పేజి తరువాయి

చంద్రమోహన్ రెడ్డిపై మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమిరెడ్డి అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు వసూలు చేయడం సోమిరెడ్డికి అలవాటు అని విమర్శించారు. ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు కోసం సోమిరెడ్డి రూ.3 లక్షలు డిమాండ్ చేశారని బీజేపీ నేత పెంచలయ్య ఆరోపించారని తెలిపారు. తన వద్ద అంత డబ్బులు లేవని చెప్పినా.. సోమిరెడ్డి కనికరించడం లేదని అన్నారు. పైగా పెంచలయ్యతో తాము ఆరోపణలు చేయించామని అంటున్నారని మండిపడ్డారు. తనకు, పెంచలయ్యకు సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వమే ఉందని.. తమ ఫోన్లపై వాళ్లు నిఘా పెట్టారని మాజీ మంత్రి కాకాణి తెలిపారు. తాను పెంచలయ్యతో మాట్లాడానేమో చూసుకోండని సూచించారు. తాను నిజాయితీపరుడిని అని సోమిరెడ్డి నిరూపించుకోవాలని అన్నారు. పెంచలయ్య ఆరోపణలపై వెంకటాచలం పీఎస్‌లో కేసు నమోదు చేశారని.. అతని వీడియోను ఫార్వర్డ్ చేసినందుకు తనను చేర్చారని అసహనం వ్యక్తం చేశారు. సోమిరెడ్డి అవినీతికి పాల్పడినా మాట్లాడకూడదా? ఆయనపై ఇతరులు చేసిన ఆరోపణల వీడియోలు ఫార్వర్డ్ చేయడం కూడా తప్పేనా అని మండిపడ్డారు. పోలీసుల కేసులకు భయపడమని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు బెదిరించడం, అధికారంలో లేనప్పుడు బ్లాక్‌మెయిల్ చేయడం సోమిరెడ్డి నైజమని విమర్శించారు. గతంలో ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు, అంగన్వాడీ, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు డబ్బులు తీసుకున్నారని.. ఇప్పుడు ఉద్యోగుల బదిలీలకు కూడా డబ్బులు తీసుకుంటున్నారని మండిపడ్డారు.

# '123 ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు కేటాయించినా..!': మమత సర్కార్

మొదటి పేజి తరువాయి

ఈ మేరకు సీఎం మమతా బెనర్జీకి సోమవారం ఆమె లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం 123 ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక కోర్టులను కేటాయించినప్పటికీ.. వీటిలో చాలా వరకు ప్రారంభించలేదని ఆక్షేపించారు. "మహిళలు, బాలికలకు భద్రతా చర్యలు అమలు చేయడంలో బెంగాల్ ప్రభుత్వం విఫలమైంది. రాష్ట్రంలో 48,600 అత్యాచారం, పోక్సో కేసులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ.. ఇంకా 11 ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టులను ప్రారంభించేందుకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ఉమెన్ హెల్ప్ లైన్ , ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ చైల్డ్ హెల్ప్‌లైన్‌లను సమర్థంగా అమలు చేయడంలో విఫలమయ్యారు. బాధిత మహిళలకు తక్షణ సాయం అందించడంలో ఈ సేవలు ఎంతో అవసరం. కేంద్ర ప్రభుత్వం పలుమార్లు గుర్తు చేస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వీటిని ఇంకా ఏకీకృతం చేయలేదు. ఈ లోపం కారణంగా రాష్ట్రంలోని మహిళలు, చిన్నారులు ఆపద సమయంలో అవసరమైన సహాయాన్ని కోల్పోతున్నారు" అని మండిపడ్డారు.

### వైద్యురాలి హత్యాచార ఘటన.. పాలీగ్రాఫ్ పరీక్షలో నిందితుడు ఏం చెప్పాడంటే?

మహిళలు, చిన్నారులపై జరుగుతోన్న నేరాలను ఎదుర్కొనేందుకే కేంద్ర ప్రభుత్వం భారతీయ న్యాయ సంహితను దేశవ్యాప్తంగా 2024 జులైలో నుంచి అమల్లోకి తీసుకొచ్చిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా అత్యాచారం, సామూహిక అత్యాచారం, మైనర్లపై లైంగిక వేధింపులు వంటి వికృత చేష్టలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవన్నారు. మహిళలు, చిన్నారులపై వివక్ష, హింసను నియంత్రించేందుకు తక్షణమే సమర్థమంతమైన చర్యలు తీసుకోవాలని మమత సర్కార్‌కు సూచించారు.

# సినర్జిన్ కంపెనీ ప్రమాద బాధితులకు పరిహారం అందజేత

మొదటి పేజి తరువాయి

అమరావతి, ఆగస్టు 26: అనకాపల్లి జిల్లా జవహర్ లాల్ నెహ్రూ ఫార్మా సిటీలోని సినర్జిన్ ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో చనిపోయిన వారికి పరిహారం ప్రభుత్వం పరిహారాన్ని అందజేసింది. ఈ ఘటనలో చనిపోయిన ముగ్గురు కార్మికులకు ఒక్కో కార్మికుడికి రూ.1 కోటి చొప్పున ప్రభుత్వం ద్వారా పరిహారం అందజేశారు. ఈనె 23వ తేదీ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నలుగురిలో ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. నాటి ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ నేడు విజయనగరం జిల్లాకు చెందిన ఉద్యోగి ప్రాణాలు కోల్పోయాడు. తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న మరో కార్మికుడి ప్రాణాలు కాపాడేందుకు వైద్యులు శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. పరిహారం అందజేత, ప్రస్తుతం బాధితుడికి అందుతున్న వైద్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. కాగా.. పరవాడ ఫార్మాసిటీలోని సినర్జిన్ యాక్టివ్ ఇన్‌గ్రేడియంట్స్ సంస్థ, యూనిట్ -3 లో జరిగిన ప్రమాదంలో గాయపడి ఇండస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులలో ముగ్గురు కార్మికులు జారండ్ వాసులు కాగా, ఒకరు విజయనగరం జిల్లాకు చెందినవారిగా గుర్తించినట్లు జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ తెలిపారు. వీరిలో జార?ండ్‌కు చెందిన రోయ అంగిరియా(22), లాల్ సింగ్ (21) ఇప్పటికే మృతిచెందగా, మృతుల కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి కోటి రూపాయల చొప్పున పరిహారం అందించినట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈరోజు (సోమవారం) విజయనగరం జిల్లా వాసి కె. సూర్యనారాయణ (35) ఇండస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కలెక్టర్ ప్రకటించారు. సూర్యనారాయణ కుటుంబ సభ్యులకు మంగళవారం కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెక్కును అందించినట్టు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ప్రకటన విడుదల చేశారు.

# ఇండియా ప్రతిపక్ష కూటమి దుష్ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లింది

మొదటి పేజి తరువాయి

సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్న విషయం తెలిసిందే. రాజమండ్రి బీజేపీ కార్యాలయంలో ఎంపీ పురందరేశ్వరి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, సోము వీర్రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజమండ్రి బీజేపీ ఎంపీ పురందరేశ్వరి మాట్లాడుతూ.. 2014లో నిర్వహించిన సభ్యత్వ నమోదు ఆన్ లైన్‌లో మొదటిసారిగా ప్రవేశపెట్టామన్నారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, బీజేపీ దేశానికి సేవ చేసే అంశాలు, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా అప్పట్లో ప్రజల వద్దకు తీసుకెళ్లడం జరిగిందన్నారు. చైనాకు సంబంధించిన కమ్యూనిస్టు పార్టీ ప్రపంచంలోనే తొమ్మిది కోట్ల మంది సభ్యులతో అతిపెద్ద పార్టీగా అవతరించిందని పురందేశ్వరి పేర్కొన్నారు. 2014 లో భారతీయ జనతా పార్టీ 11 కోట్ల మంది కొత్త సభ్యులు నమోదు చేసి ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని పురందేశ్వరి తెలిపారు. ఎలాంటి అవినీతి మరకలేకుండా ప్రజాహితంగా తమ పార్టీ పని చేస్తోందన్నారు. భారత దేశంలో ఈ రోజుకి సభ్యుల సంఖ్య 18 కోట్ల వరకూ ఉందని పురందేశ్వరి తెలిపారు. 1980 వ సంవత్సరంలో ఇద్దరు పార్లమెంట్ సభ్యులతో మొదలైన బీజేపీ ప్రస్థానం, నేడు 240 మందీ పార్లమెంట్ సభ్యులను గెలిపించుకునే స్థాయికి వెళ్లిందని పురందేశ్వరి పేర్కొన్నారు.

# దేశ వ్యాప్తంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

మొదటి పేజి తరువాయి



శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రతి సంవత్సరం శ్రావణ మాసం కృష్ణ పక్షంలోని ఎనిమిదవ తిథి నాడు రోహిణి నక్షత్రంలో శ్రీకృష్ణుడు దేవకీ మాత అష్టమ గర్భాన జన్మించాడు. కాబట్టి ఈ రోజున మనం శ్రీకృష్ణ జన్మాష్టమిని జరుపుకుంటూ ఉంటాం. ఈ వేడుకల కోసం ఆలయాలన్నీ అందంగా ముస్తాబయ్యాయి. విద్యుద్దీప కాంతుల నడుమ మెరుస్తున్నాయి. శ్రీకృష్ణ జన్మాష్టమి అనగానే మనకు గుర్తొచ్చేవి కన్నయ్య జన్మించిన మధుర, బృందావనం. అయితే దక్షిణాదిలోనూ జన్మాష్టమి వేడుకలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. కర్ణాటకలోని ఉడిపిలో కన్నయ్య జన్మదిన వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. ఇక ఇస్కాన్ టెంపుల్ ఎక్కడుంటే అక్కడ జన్మదిన వేడుకలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. విజయవాడలోని ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇస్కాన్ టెంపుల్‌లో కొలువైన రాధా కృష్ణులను దర్శించుకునేందుకు తండోపతండాలుగా భక్తులు తరలివస్తున్నారు. మూడు రోజుల పాటు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఇస్కాన్ టెంపుల్ నిర్వహించనుంది. ఆగస్టు 25 ,26, 27 తేదీలలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నారు. నిన్నటి నుంచే వివిధ కార్యక్రమాలో ఈ వేడుకలు ప్రారంభ మయ్యాయి. 108 రకాల నైవేద్యాలతో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నారు. రాధాకృష్ణులకి 2వేల కిలోలతో పుష్పాభిషేకం నిర్వహించారు. అలాగు ఇస్కాన్ దేవాల యంలో పంచామృతాలతో కలశ అభిషేకాలను సైతం కన్నయ్యకు నిర్వహిస్తున్నారు.

# ఏపీని హడలెత్తిస్తున్న మంకీఫాక్స్..

మొదటి పేజి తరువాయి



దుబాయ్?నుంచి విజయవాడకు వచ్చిన ఓ చిన్నారికి మంకీఫాక్స్? లక్షణాలు ఉన్నాయనంటూ వార్తలు వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందుకోసం విజయవాడ కొత్త ప్రభుత్వ ఆస్పత్రిలో ఆరు పడకలతో ఓ వార్డును సిద్ధం చేసింది. ఇందులో అధునాతన పరికరాలను అందుబాటులో ఉంచింది. దేశంలో మంకీఫాక్స్?కేసులు పెరుగుతున్నందున ఏపీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఏపీలో మంకీ ఫాక్స్ ?కేసులు నమోదైతే యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టేందుకు ఏర్పాట్లు చేసింది. సూపర్? స్పెషాలిటీ బ్లాక్?లో ఈ ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్? డాక్టర్? వెంకటేష్? తెలిపారు. అన్ని రకాల ఇంజక్షన్లను అందుబాటులో ఉంచామని ఆయన పేర్కొన్నారు.

### అంతటా అప్రమత్తం..

ఇప్పటికే భారత ప్రభుత్వం దీనిపై అప్రమత్తమైంది. డబ్ల్యూహెచ్ఓ ?హెచ్చరికల నేపథ్యంలో ప్రధాని మోడీ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించింది. అన్ని రాష్ట్రాల్లో టెస్టింగ్? కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించింది. అన్ని విమానాశ్రయాలను కూడా అప్రమత్తం చేసి విదేశాల నుంచి వచ్చేవారికి వైద్య పరీక్షలు చేయాలని తెలిపింది. పక్కనే ఉన్న తెలంగాణ ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. హైదరాబాద్ లోని గాంధీ, నల్లకుంట ఫీవర్ ఆస్పత్రులలో ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేశారు. గాంధీ ఆసుపత్రిలో ఇందుకోసం కోసం ప్రస్తుతం 20 పడకలు కేటాయించారు. అయితే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇంతవరకు ఎటువంటి కేసులు నమోదు కాలేదని అధికారులు చెబుతున్నారు. తాము పూర్తి స్థాయి అప్రమత్తంగా ఉన్నట్టు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అంటున్నారు. ఇందులో భాగంగా ఏపీలో మొదటిసారిగా విజయవాడలో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేశారు.

### లక్షణావే.. అయినా భయపడాల్సిన పనిలేదు..

ఈ సమస్య రాగానే జ్వరం, నొప్పులు, విపరీతమైన చలి, చర్మంపై దద్దర్లు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, గొంతునొప్పి వంటి సమస్యలు కనిపిస్తాయని వైద్యులు చెబుతున్నారు. ఇది వచ్చిన వారికి సన్నిహితంగా ఉండడంతో వస్తుంది. చెమట, ఇతర శరీర ద్రవాల వల్ల ఇది ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందని, వ్యాధి వచ్చిన వారు వాడే వస్తువులు, బట్టలు, మంచం, దిండు వంటివి వాడడం వల్ల కూడా వస్తుందని పేర్కొంటున్నారు. అయితే మంకీపాక్స్ కోవిడ్ లా ప్రమాదకారి కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ తేల్చేసింది. కొవిడ్ సమయంలో వ్యవహరించిన తరహాలోనే అప్రమత్తంగా ఉంటే సరిపోతుందని పేర్కొంది.

### మంకీ ఫాక్స్? నిర్ధరణ కిట్? రూపొందించింది మన రాష్ట్రంలోనే..

మంకీఫాక్స్? నిర్ధరాణ కోసం విశాఖ మెడిటెక్?తొలి ఆర్టీ పీసీఆర్? కిట్?ను రూపొందించింది. ఈ కిట్?కు ఐసీఎంఆర్?, సీడీఎస్?సీవో నుంచి అత్యవసర అనుమతి కూడా లభించింది. కరోనా సమయంలో అనేక దేశీయ ఆరోగ్య సంబధింత ఉత్పత్తులను అందించిన మెడ్‌టెక్ జోన్ తాజాగా మంకీపాక్స్ నిర్ధారణ కోసం దేశీయంగా తొలి ఆర్టీ - పీసీఆర్ కిట్‌ను ఉత్పత్తి చేయడంతో రాష్టానికి ఓ మంచి గుర్తింపు వచ్చినట్లయింది. గత శనివారం ఈ కిట్?ను ఆవిష్కరించారు.

# నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం

మొదటి పేజి తరువాయి




ఇక విద్యార్థులు, కంపెనీల మధ్య గ్యాప్ వస్తోందని పేర్కొన్నారు. ఇప్పుడు తాము నియామకాలు చేపడితే వాయిదా వేయాలని అంటున్నారని విపక్ష బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. వాళ్ల ఉద్యోగాలు పోయాకే నిరుద్యోగులు గుర్తుకొచ్చారని ఎద్దేవా చేశారు. విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని చూశారని మండిపడ్డారు. 90 రోజుల్లో 30 వేల మందికి నియామక పత్రాలు అందించామని ప్రస్తావించారు. దుక్కల్లాగా ఉన్న బావ, బామర్దులు నిరుద్యోగ యువత కోసం అమరణ నిరాహారదీక్ష చేయాలని రేవంత్ విమర్శించారు. "మా ప్రభుత్వం కష్టపడి చదువుతున్న విద్యార్థుల కోసం పని చేస్తోంది. పదేళ్లలో అధికారం కోసం పని చేసి ఇవాళ వాళ్లు రాజకీయ నిరుద్యోగులుగా మిగిలిపోయారు. మా కోసం మేము పని చేయము. మా కర్తవ్యం తెలంగాణ సమాజం కోసం కష్టపడి చేయడం" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సెక్రటేరియేట్‌లో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ఈ సాయాన్ని అందజేశారు. మెయిన్స్‌కు అర్హత సాధించిన 135 మందికి రూ.1 లక్ష చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. గత ప్రభుత్వ ప్రాధాన్యతలు ఏంటో పదేళ్లు కళ్లారా చూశామని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. విద్యార్థుల ఉద్యమం వల్లే రాష్ట్ర సాధన సాధ్యమైందని, నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రాష్ట్రం నుంచి ఎక్కువ మంది సివిల్ సర్వెంట్లు కావాలని ఆశిస్తున్నట్టు ఆయన చెప్పారు. సివిల్స్ ఉత్తీర్ణులై రాష్ట్ర ప్రతిష్టను పెంచాలని, మెయిన్స్‌లో ఉత్తీర్ణులైతే మళ్లీ ఆర్థికసాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. ఇక 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అథ్లెట్లకు పతకాలు వచ్చేలా కృషి చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. సచివాలయంలోకి ఎవరూ రాకుండా గతంలో పోలీసు పహారా ఉండేదని, గత ప్రభుత్వం నిరుద్యోగుల గురించి ఆలోచన చేయలేదని విమర్శించారు. నైపుణ్యాలు లేకపోవడంతోనే నిరుద్యోగ సమస్య పట్టిపీడిస్తోందని అన్నారు. యంగ్ ఇండియా వర్సిటీ ద్వారా 2 వేల మందికి శిక్షణ ఇస్తామని, యంగ్ ఇండియా వర్సిటీలో ఏటా 20వేల మందికి శిక్షణ ఇస్తామని వెల్లడించారు. వచ్చే విద్యాసంవత్సరంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తామని, ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ సిద్ధమవుతాయని అన్నారు. అయితే గత ప్రభుత్వం వర్సిటీలను నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. త్వరలో అన్ని వర్సిటీలకు నూతన వీసీలను నియమిస్తామని సీఎం రేవంత్ తెలిపారు. వర్సిటీల్లోని అన్ని ఖాళీ పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని, కొందరు ఉద్దేశపూర్వకంగానే నిరుద్యోగులను రెచ్చగొడుతున్నారని, రాజకీయ లబ్ది కోసమే నిరుద్యోగులను వాడుకుంటున్నారని అన్నారు. ఉద్యోగ అర్హత పరీక్షలను వాయిదా వేస్తే నిరుద్యోగులకే నష్టమని, నిరుద్యోగులు చెప్పింది వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, తమ ప్రాధాన్యత రైతులు, విద్యార్థులేనని రేవంత్ పేర్కొన్నారు.

# చంద్రబాబు సరికొత్త వ్యూహం..

మొదటి పేజి తరువాయి

తెలంగాణలో కొంత బలహీనపడింది. గత అనుభవాల దృష్ట్యా తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడంపై చంద్రబాబు దృష్టి కేంద్రీకరించినట్లు తెలుస్తోంది. త్వరలోనే ఓ అడహాక్ కమిటీని వేసి.. ఆ తర్వాత పూర్తిస్థాయి కమిటీని వేయాలని చంద్రబాబు నిర్ణయించారు. దీంతో తెలంగాణలో టీడీపీ మళ్లీ పూర్వ వైభవం సాధిస్తుందనే చర్చ జోరుగా సాగుతోంది.

### ఆ స్కూల్ మాత్రం కూల్చకండి.. అక్బరుద్దీన్ ఓవైసీ సంచలనం

### టీడీపీలో చేరేందుకు ఆసక్తి..

అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోవడం, ఆ తరువాత జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఒక సీటు కూడా గెలుచుకోకపోవడంతో బీఆర్ఎస్ కొంత బలహీన పడుతూ వస్తోంది. కొందరు ఎమ్మెల్యేలు సైతం ఇప్పటికే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. పార్టీని కాపాడుకునేందుకు కేసీఆర్, కేటీఆర్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతానికి బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేల చేరికలకు బ్రేక్ పడింది. ఈ క్రమంలో టీడీపీ బలపడేందుకు ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో గతంలో టీడీపీలో పనిచేసి బీఆర్ఎస్‌లో చేరిన కొందరు నేతలు సొంతగూటికి వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే కాంగ్రెస్, బీజేపీలో చేరడం ఇష్టంలేని నాయకులు సైతం టీడీపీలో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారట. ఒకవేళ ఇదే జరిగితే రానున్న రోజుల్లో టీడీపీ పూర్వ వైభవాన్ని సాధిస్తుందని పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నారు.

# 140 కోట్ల మందికి ఆరు పతకాలే వచ్చాయి..!

మొదటి పేజి తరువాయి

పాఠశాలలు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఒక్కో పాఠశాలకు రూ.100 నుంచి రూ.15 కోట్లు ఖర్చు చేయనున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం గురుకులాల పేరుతో ద్యావ్యవస్థను నాశనం చేసిందన్నారు. వచ్చే 10 నుంచి 15 రోజుల్లో రాష్ట్రంలోని అన్ని వర్శిటీలకు వీసీలను నియమిస్తామని స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం సివిల్స్ మెయిన్స్ కు అర్హత సాధించిన 135 మంది అభ్యర్థులకు సచివాలయంలో రాజీవ్ గాంధీ సివిల్ అభయ హస్తం కింద ఒక్కొక్కరికి రూ.లక్ష చెక్కులను అందించారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా రేవంత్ తెలిపారు.నిరుద్యోగులు,యువత ప్రతిపక్షాలు చేసే కుట్రలో భాగం కావొద్దని కోరారు. గత పదేళ్లలో పరీక్షల కోసం నిరుద్యోగులు,దీక్షలు ధర్నాలు చేశారని.. తాము నియమాకాలు చేపడుతుంటే వాయిదా వేయాలంటున్నారను గుర్తు చేశారు. క్రీడాల్లో కూడా రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నారు. 140 కోట్ల జనాభా ఉన్న భారత్ ఒలింపిక్స్ లో ఆరు పతకాలే వచ్చాయన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించాలనే యంగ్ ఇండియా స్కిల్ వర్శిటీ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. స్కిల్ వర్శిటీకి ఆనంద్ మహింద్రాను ఛైర్మన్ గా నియమించినట్లు గుర్తు చేశారు. త్వరలో స్పోర్ట్స్ యూనివర్శిటీ కూడా ఏర్పాటు చేస్తామని వివరించారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే చెత్త పన్ను రద్దు..

మొదటి పేజి తరువాయి

మున్సిపల్ శాఖలోని సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన చెత్తపన్నును కూడా త్వరలోనే రద్దు చేస్తామని తెలిపారు. తిరుపతి నగరపాలిక, పట్టణాభివృద్ధి అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. తిరుపతిలో తాగునీటి సరఫరా, యూడీఎస్‌ల పనితీరుపై సమీక్ష చేశారు. కండలేరు, బాలాజీ జలాశయాల్లో నీటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తిరుపతి వాసులకు తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తాగునీటిని వారానికి ఒకసారి పరీక్షించాలని సూచించారు. టీడీఆర్ బాండ్ల అక్రమాలపై విచారణకు కమిటీ వేశామని మంత్రి నారాయణ తెలిపారు. కమిటీ నివేదిక వచ్చాక తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సెప్టెంబర్ చివరి నాటికి టీడీఆర్ బాండ్ల అక్రమాలను తేలుస్తామని స్పష్టం చేశారు. 2014-19 మధ్య ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో అభివృద్ధి జరిగిందని మంత్రి నారాయణ తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో కేంద్ర నిధులకు రాష్ట్ర వాటా కేటాయించలేదని ఆరోపించారు. 2023-24లో కేంద్రం కేటాయించిన నిధులను దారిమళ్లించారని అన్నారు. తుడాలో జీతాల కోసమే రూ.15 కోట్లు ఖర్చు చేస్తున్నారని అన్నారు. ఏ అభివృద్ధి సంస్థకూ లేని రీతిలో తుడాలో ఖర్చులు చేశారని మండిపడ్డారు. ఉద్యోగులను నియమించి సొంత పనులకు వాడుకున్నారని అన్నారు. ఉద్యోగ నియామకాలపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అగ్నిమాపక, రిజిస్ట్రేషన్, రెవెన్యూ శాఖలతో తమ శాఖ సాఫ్ట్‌వేర్‌ను అనుసంధానిస్తామని పేర్కొన్నారు. ప్రజలను తిప్పకుండా వీలైనంత తొందరగా అనుమతులు ఇవ్వాలని ఆదేశించామని చెప్పారు.

# 35 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ

మొదటి పేజి తరువాయి

సివిల్స్ ఉత్తీర్ణులై రాష్ట్ర ప్రతిష్ఠను పెంచాలని ఆకాంక్షించారు. మెయిన్సో ఉత్తీర్ణత సాధించి.. ఇంటర్వ్యూకి ఎంపికైన వారికి కూడా రూ.1 లక్ష ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. "చదువుకు తగిన నైపుణ్యాలు లేకపోవడంతో చాలా మంది ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో యంగ్ ఇండియా వర్సిటీ ద్వారా 2వేల మందికి శిక్షణ ఇస్తున్నాం. వచ్చే ఏడాది నుంచి 20 వేల మందికి శిక్షణ ఇస్తాం. అంతేకాకుండా యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తాం. 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అథ్లెట్లకు అత్యధికంగా పతకాలు వచ్చేలా కృషి చేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో 25 నుంచి 30 ఎకరాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళు ఏర్పాటు చేస్తాం. గత ప్రభుత్వం వర్సిటీలను నిర్వీర్యం చేసింది. 10, 15 రోజుల్లో అన్ని వర్సిటీలకు నూతన వైస్ ఛాన్సలర్లను నియమిస్తాం. వర్సిటీల్లోని అన్ని ఖాళీ పోస్టులను భర్తీ చేస్తాం. కొందరు ఉద్దేశపూర్వకంగా నిరుద్యోగులను రెచ్చగొడుతున్నారు. తద్వారా రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు." అని రేవంత్ అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్ర చరిత్రలో అభ్యర్థులకు ఇలా సాయం చేయడం మొదటిసారి అన్నారు. అభ్యర్థులకు ఎంతోకొంత సాయం చేయాలన్న ఉద్దేశంతో చెక్కుల పంపిణీ చేస్తున్నామంటూ డిప్యూటీ సీఎం చెప్పారు. ఇది రాష్ట్రానికి ఉపయోగపడుతుందని ఆశిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సింగరేణి సీఎండీ బలరాం తదితరులు పాల్గొన్నారు.

# మోదీ లీడ్ క్యాంపెయినర్‌గా 40 మందితో బీజేపీ లిస్ట్

కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరి, జేపీ నడ్డా తదితరులు సైతం ఎన్నికల ప్రచారంలో కీలకంగా ఉంటారు. కాగా, స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో పలు రాష్ట్రాలు ముఖ్యమంత్రుల పేర్లను కూడా ప్రకటించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ, హిమాచల్ ప్రదేశ్ సీఎం జైరామ్ ఠాకూర్ తొలిదశ ప్రచారంలో పాల్గొంటారు. బీజేపీ మాజీ ప్రధాన కార్య దర్శి, ఇటీవలే జమ్మూకశ్మీర్ ఎన్నికల ఇన్‌చార్జిగా నియమితులైన రామ్ మాధవ్, జమ్మూకశ్మీర్ పార్టీ జనరల్ సెక్రటరీ ఇన్‌చార్జి తరుణ్ చుగ్, జమ్మూకశ్మీర్ బీజేపీ చీఫ్ రవీందర్ రైనా, ఎంపీ జుగల్ కిషోర్ శర్మ, రాజ్యసభ సభ్యుడు గులాం అలీ ఖతన, ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) అశోక్ కౌల్, జమ్మూకశ్మీర్ బీజేపీ ఉపాధ్యక్షుడు సోఫి యూసుఫ్ సైతం ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. 90 మంది సభ్యుల జమ్మూకశ్మీర్ అసెంబ్లీకి మూడు విడతలుగా సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1న పోలింగ్ జరుగుతుంది. అక్టోబర్ 4న ఫలితాలు వెలువడతాయి. 2019లో 370వ అధికరణ రద్దు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా రాష్ట్రాన్ని విభజించిన తరువాత జమ్మూకశ్మీర్‌లో జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు ఇవే కావడం విశేషం.

# కోల్‌కతా ఘటనపై ప్రధానికి మమతా లేఖ..

న్యూఢిల్లీ: వైద్య విద్యార్థినిపై హత్యాచార ఘటన నేపథ్యంలో మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే నిందితులను శిక్షించేందుకు కఠినమైన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసిన విషయం తెలిసిందే. తాజాగా సీఎం లేఖపై కేంద్రం ఘాటుగా స్పందించింది. ఈ మేరకు కేంద్ర మహిళా, శిశుసంక్షేమశాఖ మంత్రి అన్నపూర్ణ దేవి సీఎం మమతా బెనర్జీకి సోమవారం లేఖ రాశారు. మహిళలు, చిన్నారులపై వేధింపులు, అత్యాచారాలకు సంబంధించిన కేసులను విచారించేందుకు పశ్చిమబెంగాల్‌కు కేంద్ర ప్రభుత్వం 123 ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక కోర్టులను కేటాయించినప్పటికీ.. వీటిలో ఇప్పటికీ చాలా వరకు ప్రారంభించలేదని మండిపడ్డారు. మమత సర్కార్ మహిళల భద్రత విషయంలో వైఫల్యం చెందిందని,మహిళలు, చిన్నారులపై వివక్ష, హింసను నియంత్రించేందుకు తక్షణమే సమర్థమంతమైన చర్యలు తీసుకోవాలని విమర్శలు గుప్పించారు. 'కోల్‌కతాలో హత్యాచారానికి గురైన డాక్టర్ తల్లిదండ్రులకు నా సంతాపం. గత నెలలో దేశ వ్యాప్తంగా అమల్లోకి వచ్చిన భారతీయ న్యాయ సంహిత చట్టం ద్వారా కఠినమైన శిక్షలను అమలు చేస్తున్నాం. దీని ద్వారా మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాలను అడ్డుకుంటున్నాం. ఇక ఫాస్ట్ ట్రాక్ కోర్టుల విషయానికొస్తే.. ఈ కోర్టులను ఏర్పాటు చేసేందుకు 2019లో కేంద్రం పథకం ప్రారంభించింది. దేశ వ్యాప్తంగా 30 జూన్ 2024 నాటికి, 409 ప్రత్యేకమైన పోక్సో కోర్టులతో సహా 752 ఎఫ్‌టీఎస్‌సీలు పని చేస్తున్నాయి. వీటి కింద 2,53,000 కంటే ఎక్కువ కేసులు పరిష్కరం పపొందాయి. ఇక పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి మొత్తం 123 ఎఫ్‌టీఎస్‌సీల కేటాయింపు జరిగింది. ఇందులో 20 ప్రత్యేక పోక్సో కోర్టులు 103 ఎఫ్‌టీఎస్‌సీలు ఉన్నాయి. అయితే వీటిలో ఏవి కూడా 2023 జూన్ వరకు పనియలేదు. రాష్ట్రంలో 48,600 అత్యాచారం, పోక్సో కేసులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ.. ఇంకా 11 ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టులను ప్రారంభించేందుకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ఉమెన్ హెల్ప్ లైన్ 181, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ 112, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098లను సమర్థంగా అమలు చేయడంలో విఫలమయ్యారు. బాధిత మహిళలకు తక్షణ సాయం అందించడంలో ఈ సేవలు ఎంతో అవసరం. కేంద్ర ప్రభుత్వం పలుమార్లు గుర్తు చేస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వీటిని ఇంకా ఏకీకృతం చేయలేదు. ఈ లోపం కారణంగా రాష్ట్రంలోని మహిళలు, చిన్నారులు ఆపద సమయంలో అవసరమైన సహాయాన్ని కోల్పోతున్నారు' అని మండిపడ్డారు కాగా దేశంలో మహిళలపై అత్యాచార ఘటనలు ఎక్కువైపోతున్నాయని ఆరోపిస్తూ గతవారం మమతా బెనర్జీ ప్రధానినరేంద్ర మోదీకి లేఖ రాశారు. దేశంలో రోజుకు 90 అత్యాచార కేసులు నమోదవుతున్నాయని,

# మూడో కల్లు సొసైటీ అక్రమాలపై బహిరంగ చర్చకు సిద్ధమా:...

-స్వామి గౌడ్ స్థానికేతరుడు ..
-2022 వరకు భీంగల్ మండలం లో ఉపాధి హామీ కార్డు ...
-కార్మికులకు నెలకు 4000 వేతనం
-ఆ ముగ్గురికి 2లక్షల వేతనమా ..
-సభ్యులకు అయిదు నెలలు అయిన అందని వేతనం ..
-సొసైటీ నుండే కారు డ్రైవర్లకు వేతనమా?
-ఆధార్ లతో సహా నిరూపణ చేసిన గౌడ సంఘం నాయకులు...
-పోరాడిన వారికి కాకుండా కుటుంబ సభ్యులకు కార్మికులుగా అవకాశం ...



నిజామాబాద్ **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** నిజామాబాద్ నగరంలోని భవానీ గీతా పారిశ్రామిక సహకార సంఘం సొసైటీలో జరిగిన జరుగుతున్న అక్రమాలపై బహిరంగంగా చర్చించడాని సిద్ధమేనా అని గౌడ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అన్నారు .ఆదివారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మూడవ కల్లు సొసైటీకి చెందిన గౌడ కులస్తులతో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మూడవ కల్లు సొసైటీలో గీతా కార్మికుల పొట్టను కొట్టి సంఘం బై లాను తుంగలకు తొక్కేసి స్వామి గౌడ్ కోట్ల రూపాయల ఆస్తులు సంపాదించడం జరిగిందని, హైదరాబాదులో నాలుగు కోట్ల రూపాయల విల్లాను నిజామాబాద్ లో కోటి రూపాయలతో ఇల్లును మూడు కార్లను కొనుగోలు చేశారని డిపో యజమానులుగా చలామణి అవుతున్న మరో ఇద్దరు వ్యక్తులు కోట్ల రూపాయలు ఎక్కడి నుండి సంపాదించారని ప్రశ్నించారు.ఈ ముగ్గురు మాత్రాము నెలకు తల 2 లక్షల వేతనం తీసుకుంటు,కార్మికులకు కేవలం 4000 రూ, సబ్యులకు నెలకు 1000 ఇస్తూన్నారని, ఐదు నెలల నుండి సబ్యులకు ఆ వేయి రూపాయలు కూడా ఇవ్వడం లేదని అన్నారు సొసైటీ బైలా ప్రకారం వచ్చిన లాభాలను 15% వాటాను కార్మికులకు పంచాలి , 25% లాభాలను గీతా కార్మికుల సంక్షేమం కోసం ఉపయోగించాలి , సొసైటీ పేరు మీద ఆస్తులు కూడా కట్టాలి కానీ సొసైటీ పేరు మీద ఒక్క గజం భూమి కూడా ఒక్క రూపాయి బ్యాంక్ బ్యాలెన్స్ కూడా లేకుండా చేసి వచ్చిన లాభాలు అంతా కూడా ఈ ముగ్గురే పంచుకోవడం జరిగిందని అన్నారు. నగరంలోని మొదటి రెండవ సొసైటీలో సభ్యత్వం లేని గౌడ కులస్తులను గీత కార్మికుల కోసం గత ప్రభుత్వం మూడవ కల్లు సొసైటీకి అనుమతులు ఇవ్వడం జరిగింది అని అనుమతులు వచ్చిన తర్వాత సొసైటీ కోసం పోరాడిన వ్యక్తులకు కాకుండా స్థానికేతరులైన స్వామిగౌడ్ తన బంధు బలగంతోటి నింపడం జరిగిందని వారికి సంబంధించిన ఆధారాలను మీడియా సమక్షంలో చూపించడం జరిగింది. ఈ ఆధారాలు తప్పయితే బహిరంగంగా చర్చించడానికి తాను సిద్ధమేనని నా ఆరోపణలు తప్పని నిరూపిస్తే ముక్కునేలకు రాస్తానని అన్నారు, వేరే జిల్లా వారికి ఓటర్ కార్డులు ఆధార్ కార్డులు ఉపాధి హామీ కార్డులు పెన్షన్ కార్డులు కలిగిన వ్యక్తుల వివరాలను అన్ని కూడా మీడియా సమక్షంలో ప్రదర్శి స్తున్నామని చూపెట్టడం జరిగింది ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ దిలీప్ ఎక్సైజ్ కోపరేటివ్ ఇన్స్పెక్టర్ రాహుల్ విచారణని పక్కదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందన్నారు. మేము ఫిర్యాదు చేసిన పత్రాలు అన్ని అందజేసిన కూడా ఆధారాలు ఇంకా ఇవ్వాలి మాకు ఎటువంటి ఆధారాలు ఇవ్వలేదని నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు ,ఇంత జరిగినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తున్నారని మామూళ్ల మత్తులో కూడుకపోయి ఉన్నారని వారి పైన కూడా రాష్ట్రస్థాయి అధికారులకు సైతం ఫిర్యాదు చేయడానికి వెనుకాడబోమని స్థానికులకు గీతా కార్మికులుగా అవకాశం కల్పించాలని సొసైటీలో స్థిర నివాసం ఉన్నటువంటి గౌడ కులస్తులకు సభ్యత్వం కల్పించాలని అంతవరకూ పోరాటం ఇదేవిధంగా కొనసాగుతుందని అన్నారు. నెల రోజులుగా అక్రమ ఆధార్ కార్డులపై జిల్లా కలెక్టర్ కు, పోలీస్ కమిషనర్ కు, ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని ఇంతవరకు విచారణ మాత్రం ముందుకు సాగడం లేదని, ఈ అక్రమ ఆధార్ కార్డుల మార్ఫింగ్ పై కేంద్ర హోంశాఖకు యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా సైతం ఫిర్యాదు చేయబోతున్నామని తెలిపారు గత ఎనిమిది సంవత్సరాలుగా సొసైటీ లాభాలపై చేస్తున్న ఆడిట్ రిపోర్టర్ సైతం, బయటపెట్టనున్నామని అన్నారు,చీఫ్ ప్రమోటర్ అక్రమ ఆస్తులపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ కు ఫిర్యాదు చేస్తామన్నారు . తక్షణమే నూతన కార్మికులకు తీసుకోవాలని, కుల బహిష్కరణ చేసిన రాజగోపాల్ గౌడ్ ను ఆయన కల్లు దుకాణం ఆయనకు ఇచ్చి కులం లోకి తీసుకోవాలని సిరిగాథ స్వామి గౌడ్ కులం లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు .ఈ విలేకరుల సమావేశంలో గౌడ సంఘం నాయకులు రాజగోపాల్ గౌడ్ సిరిగాథ స్వామి గౌడ్ ,బాబా గౌడ్ అశోక్ రాజ్ గౌడ్ , అఖిల్ గౌడ్ రాజ్ కుమార్ గౌడ్ సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మందులు ఉన్నా విడుదలలో జాప్యమెందుకు?

-ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంత నిర్లక్ష్యమా?
-మందులు స్టాక్ లేదని,సామాన్య ప్రజలు అవ్వక్కయ్యారు...
-చోద్యం చూస్తున్న అధికారులు బెంబేలెత్తిపోతున్న ప్రజలు
-ప్రజల ఆరోగ్యం అంటే లెక్కలేదు
-మామూళ్ల మత్తులో అధికారులా
-ఏం బ్రతుకులు అయ్యా.. కలెక్టర్ గారు పట్టించుకోండి...




నిజామాబాద్ **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి అసమార్థతకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని స్థానికులు, రోగులు అంటున్నారు. ప్రజల కష్టార్జితంతో నెల నెల జీతాలు తీసుకుంటున్న ఉద్యోగుల్లో కొందరు ఇంకా చాలదన్నట్టు లంచం కోసం ప్రజలను జలగళ్ల పిడిస్తున్నారు. గత ఎనిమిది మాసాలుగా ఆసుపత్రి అనుబంధ మెడికల్ షాపులోనే మందులు స్టాక్ లేదని,సామాన్య ప్రజలు అవ్వక్కయ్యారు. ఆసుపత్రికి వచ్చిన రోగికి స్వాంతన చేకూర్చాల్సిన వైద్యులు ఎక్కడ అవకాశం ఉన్న దోపిడికి ప్రయత్నం చేస్తున్నారన్న అపవాదులు మూటగట్టుకుంటున్నారు. ఆసుపత్రికి వస్తున్న రోగుల కష్టాలను ఎవరు గుర్తించడం లేదు. పైగా భయభ్రాంతులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.ఎ టాబ్లెట్ అడిగిన కొరత ఉందని చెప్తున్నారు. రోగులకు ఇవ్వాల్సిన మందులు పూర్తిస్థాయిలో ఇవ్వకపోవడంతో రోగులు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని, దీని పూర్తి బాధ్యత నిజామాబాదు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి సిబ్బంది పైనే వుంటుందని స్థానికులు అంటున్నారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ కుతుబ్




అమరచింత వనపర్తి జిల్లా **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ లో ఉన్నాయని సుమారు 8000 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని తక్షణమే విడుదల చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ డిమాండ్ చేశారు. సోమవారం అమరచింతలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్రమైన ఆందోళన గురవుతున్నారని విద్యా సంస్థ యజమానులు విద్యార్థులచే స్కాలర్షిప్ డబ్బులు వసూలు చేస్తున్నారని అలా వసూలు చేస్తేనే సర్టిఫికెట్లు ఇస్తున్నారని తెలిపారు. 2021- 22 సంవత్సరం నుంచి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లించడంలో నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వమైనా విద్యార్థుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల విద్యార్థులు యువకులు సమైక్యంగా పోరాటాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వానికి హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నాయకులు షోయబ్. నవాబ్. మహిబ్. విశాల్. అనురాగ్. విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా చిన్నారి కష్వి..!! కృష్ణ మరియు గోపిక వేషధారణ..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సాకేత్ నగర్ లో నివాసం ఉండే సి.సతీష్ కుమార్ తన మనమరాలు చిన్నారి కష్వి ని శ్రీ కృష్ణ మరియు గోపిక వేషధారణలో కుటుంబ సభ్యులు తాతయ్య సి.సతీష్ కుమార్ నాయనమ్మ సి.రంజన కొడుకు సందీప్ కుమార్, కోడలు సి.నిఖిత మరియు తన చిన్న కుమారుడు సి విజయ్ కుమార్ చిన్నారి కష్వి ని అందంగా అలంకరించి శ్రోతలకు, దృశ్యకారులకు కనువిందుగా చేశారు. కష్వి ని అంగ రంగ వైభవంగా అలంకరించి కుటుంబ సభ్యులందరూ ఆనంద పరవశులయ్యారు. చిన్నారి కష్వి ని వేషధారణలో చూడముచ్చటగా కనువిందు చేశారు. శ్రీ కృష్ణ మరియు గోపిక వేషధారణలో ఉన్న చిన్నారి కష్వి ని చూసి తాతయ్య, నాయనమ్మ ,కుమారుడు, కోడలు, చిన్న కుమారుడు, కుటుంబ సభ్యులు అందరూ అపురూపంగా చూసుకొని ఆనందం పరవాశులయ్యారు. చుట్టుపక్కల ఇండ్లవారు చిన్నారి కష్వి ని చూసి పరవశించి.శుభాశీస్సులు అందజేశారు. తాతయ్య, సి.సతీష్ కుమార్,నాయనమ్మ సి.రంజన, తన మనవరాలికి దిన దిన ప్రవర్ధమానమై శోభాయమానమై వర్ధిల్లాలని ఆశీర్వచనాలు అందజేశారు.

## యువత మత్తు పదార్థాలకు బానిస కాకూండాచూడాలి.

మూడోవ పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు చేపట్టిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ యు . మహేశ్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన మైనారిటీ నాయకులు ..



నిజామాబాద్,**ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** పోలీస్ స్టేషన్ చట్టాన్ని నిష్పక్షపాతంగా సమర్థించడం, అమలు చేయడం,ప్రజల జీవితాలు, స్వేచ్ఛ, ఆస్తి,మానవ హక్కులు మరియు గౌరవాన్ని రక్షించడం, పబ్లిక్ ఆర్డర్ను ప్రోత్సహించడం, సంరక్షించడం ,అంతర్గత భద్రతను పరిర క్షించడం, యువత మత్తు పదార్థాలకు బానిస కాకూండా అన్ని ఉద్యోగ, క్రీడా రంగాల్లో ప్రోత్సాహం ఇస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి అను నిత్యం పెద్ద పీట వేయాలని కోరారు ఈ కార్యక్రమం లో వహీద్ ,తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు...



వాంకిడి.. **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం భూమి మీద అవతరించిన శ్రీకృష్ణ భగవానుడి జన్మదిన వేడుకలను వాంకిడి యాదవ సంఘం మండల అధ్యక్షులు పోర్ల శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు, ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆసిఫాబాద్ మాజీ జెడ్పిటిసి, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు అరిగెల నాగేశ్వరరావు పాల్గొని, శ్రీకృష్ణ భగవానుకి ప్రత్యేక పూజలు నిర్వహించి, జెండా ఆవిష్కరించారు, యాదవ సంఘం భవనానికి అన్ని విధాలుగా సహాక సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు, జయంతి వేడుకలకు వచ్చిన జిల్లా అధ్యక్షునికి ఘనంగా స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జాబోరెపెంటూ, మాజీ సర్పంచ్ బండి తుకారం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గురనులే నారాయణ, అరె సంఘం జిల్లా అధ్యక్షులు బొట్టుపల్లి జయరాం, మాజీ వైఎస్ ప్రెసిడెంట్ గొల్ల, మాజివార్డ్ సభ్యురాలు ఛాయా, యశోద, యాదవ సంఘం ఉపాధ్యక్షులు బ్రహ్మయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎలాగతి సుచిత్, యాదవ సంఘం నాయకులు రాహుల్, సంతోష్, మహేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ అనంత పద్మనాభ స్వామి వారిని దర్శించుకున్న బిజెపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** తాండూరులో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి వెళుతూ.... మార్గ మధ్యలో అనంతగిరి అనంతపద్మనాభ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన, డాక్టర్ బంగారు లక్ష్మణ్కుమార్తె!భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి లిబంగారు శృతి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్ పటేల్, సీనియర్ నాయకులు కే పి రాజు, వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు, మాజీ ఎంపీటీసీ శరణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్ ను పట్టుకున్న సీఐ కౌలుట్లయ్య.



నార్పల, **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** శింగనమల మండలం పెరవలి గ్రామంలో అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ ని శింగనమల సీఐ కౌలుట్లయ్య, నార్పల ఎస్సై సాగర్ పట్టుకున్నారు. పెరవలి గ్రామంలో ఉన్న ఇసుక డంప్ దగ్గరికి వెళ్లి అర్ధరాత్రి సమయంలో అక్రమంగా టిప్పర్లో ఇసుక తరలిస్తున్న సమయంలో సిఐ బృందం వెళ్లి టిప్పర్ ను పట్టుకోవడం జరిగింది.ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే ఎవరిని ఉపేక్షించలేదని సీఐ తెలియజేశారు.

## నార్పల మండల ప్రజలకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు



నార్పల, **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** ఆకుల ఆంజనేయులు ఆకుల ప్రసాద్ ఆకుల విజయ్ కుమార్ (బాబు) గారు, ,కష్టసుఖాలు, గేలుపోటములు సమస్థితిలో చూడటమే శ్రీకృష్ణ తత్వం అందరికీ స్ఫూర్తిదాయకం ఆచరణీయం ఇంటిల్లిపాది సుఖసంతోషాలతో పర్వదినాన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు నార్పలమండల ప్రజలు ఇంటిల్లిపాది సుఖసంతోషాలతో పర్వదినాన్నిజరుపుకోవాలని ఆకుల కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు.

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి సందర్భంగా నిరుపేదలకు అల్పాహారం భోజనం పంపిణీ



పొదిలి **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :**దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి సందర్భంగా శ్రీ వెంకయ్య స్వామి గుడి నిర్వాహకులు అల్పాహారాన్ని మాకు అందజేయడం జరిగింది ఈ అల్పాహారాన్ని పొదిలి కాలేజ్ రోడ్డులోని పేదలకు పంపిణీ చేయడం జరిగింది కృష్ణాష్టమి సందర్భంగా భోజనాన్ని అందించినందుకు పేదలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు

## బుగ్గ రామలింగేశ్వర ఆలయానికి ప్రత్యేక పూజలు నిర్వహించి 25వేల రూపాయలు విరాళం అందజేసిన,కృషి కన్స్ట్రక్షన్ మురళి కృష్ణ..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** శ్రావణ సోమవారం రోజు జరుపుకొని ఈరోజు బుగ్గ రామేశ్వరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు హైదరాబాద్ కు చెందిన కృషి కన్స్ట్రక్షన్స్ చెందిన మురళీకృష్ణ బుగ్గ రామేశ్వర ఆలయానికి 25 వేల చెక్కు అందజేయడం జరిగింది అనంతరం స్వామికి అభిషేకం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పుండరీకం సత్యనారాయణ గౌడ్ మైపాల్ రెడ్డి పాణిక్ ప్రభు చెక్క వీరన్న వీరేశం దోసాడా రమేష్ పాల్గొన్నారు.

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి సందర్భంగా నిరుపేదలకు చీరలు పంపిణీ



పొదిలి **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన మేము సైతం కార్యక్రమంలో భాగంగా ఎస్.కె రిహానా గారు పేదలకు పంపిణీ చేయమని ఫౌండేషన్ కి కొత్త చీరలు అందివ్వడం జరిగింది ఈ చీరలు కృష్ణాష్టమి పండుగ సందర్భంగా పొదిలి గోశాలలో తిరుగుతున్న యాచకులకు మరియు పొదిలి ఎస్టీ కాలనీ లో నివసిస్తున్న పేదవారికి పంపిణీ చేయడం జరిగింది చీరలు అందుకున్న నిరుపేదలు వారికి ఆ దుస్తులు అందించిన దాతలు నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసింహారావు, ఆంజనేయులు, బ్రహ్మ రెడ్డి, రాధ, శ్రీను తదితరులు పాల్గొన్నారు

# శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల



పొన్నూరు **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణ 8వ వార్డు క్యాబిన్ పేటలో సోమవారం శ్రీ కృష్ణుని దేవాలయంలో ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు, సంగం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పాల్గొన్నారు. దేవాలయంలోని శ్రీకృష్ణుని ప్రతిమకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ఉట్టి నీ ధూళిపాళ్ల కొట్టి అందరిని సంతోషపరిచారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొనడం జరిగింది.

# కరెంట్ లైన్మెన్ ఇస్తారాజ్యం..!!

-హరిత మొక్కలపై గొడ్డలి వేటు...!!

-పచ్చదనమే ప్రగతికి మెట్లు అన్న లక్ష్యంతో బీఆర్ఎస్ హయాంలో హరితహారంలో నాటిన మొక్కలు ఏపుగా పెరిగి నీడనిస్తున్నాయి.

-చెట్ల కొమ్మలు అడ్డొస్తే కొమ్మలు నరకాలి చెట్లను నరకడం ఏంటని గ్రామస్తులు ఆగ్రహం...!!

-మా కరెంట్ ఏఈ సార్ చెప్పారు నేను నరికాను లైన్మెన్ వివరణ...!!




వికారాబాద్ జిల్లా **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం మైతాభ్ ఖాన్ గూడ గ్రామం రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లను విద్యుత్ అధికారులు వైర్లకు అడ్డుగా వస్తున్నాయని నరికి వేయడంతో రోడ్డు కళాహీనంగా కనిపిస్తుంది సుమారు కిలో కిలోమీటర్ల పైగా చెట్లను మొత్తం నరికిన లైన్ మెన్..!! ఏపుగా పెరిగిన చెట్లను నరికి వేయడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం.మొక్కను పెంచడానికి...చెట్లను నరకడానికి ప్రజాధనం వృధా చేయడమేంటని విమర్శలు చేస్తున్నారు. దీనిపై ఉన్నత స్థాయి అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా..??వారు ప్రభుత్వ శాఖ అధికారులు అని వదిలేస్తారా...??అనేది తెలియాల్సి ఉంది.

# తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా నాగార్జున కు సత్కారం.




పొన్నూరు **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** కొండవీడు రచయితల సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో సోమవారం ముందస్తు తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమంలో పొన్నూరు పట్టణానికి చెందిన కవి, రచయిత తీంద్ర నాగార్జున ను సత్కరించారు. ఈ శతాధికా కవి సమ్మేళనంలో నాగార్జున పాల్గొని "జీవితం" అనే వచన కవితను వినిపించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం విశిష్టా అతిథిగా పాల్గొన్న ఆచార్య డాక్టర్ బూసి వెంకటస్వామి, జాషువా అవార్డు వ్యవస్థాపకుడు ఐజాక్, కొండవీడు రచయిత సంఘ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని నాగార్జున కు జ్ఞాపిక, ప్రశంస పత్రాన్ని అందించి సత్కరించారు. పట్టణ ప్రముఖులు ఈ సందర్భంగా నాగార్జున ను అభినందించారు.

# అచ్చుతాపురం సెజ్ లో ప్రమాదం విచారకరం

-మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు చొప్పున ఎక్స్గ్రేషియా చెల్లించాలి

-మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం

-ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన తమ్మినేని



ఆముదాలవలస, **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** అచ్చుతాపురం సెజ్ లో ఇటీవల చోటు చేసుకున్న ప్రమాద ఘటన బాధిత కుటుంబాల్లో అంతులేని విషాదాన్ని నింపిందని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఇటీవల ఎసెన్స్ ఫార్మా కంపెనీలో మృతి చెందిన బాధిత కుటుంబాలను సోమవారం తమ్మినేని పరామర్శించారు. నియోజకవర్గ పరిధిలోని ఆముదాలవలస మండలం వంజంగి గ్రామానికి చెందిన పైడి రాజశేఖర్ అదే విధంగా పొందూరు కు చెందిన హంస ప్రశాంత్ ఇటీవల ఆ ప్రమాదంలో మృతి చెందిన విషయం విదితమే.ఫార్మా కంపెనీల్లో పనిచేస్తున్న సిబ్బంది యొక్క జీవితాలను ఫణంగా పెట్టేలా కంపెనీ యాజమాన్యాలు ప్రవర్తిస్తున్నాయన్నారు. ఆయా కంపెనీ నిర్వాహణ విషయంలో భద్రతాపరమైన చర్యలను పర్యవేక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కంపెనీ లోపల పనిచేస్తున్న సిబ్బంది ప్రాణాలను హరించే విధంగా ఏర్పాటుచేసిన నిర్మాణాలను తొలగించేలా ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. అధికంగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్న పరిశ్రమలను గుర్తించి వాటిలో భద్రతా లోపాలను గుర్తించాలని, ఇందుకు ప్రభుత్వం ముందుకు రావాలని ఆయన కోరారు. ప్రమాదం కారణంగా మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయలు చొప్పున ఎక్స్గ్రేషియా చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తమ్మినేని సీతారాం డిమాండ్ చేశారు. ఇప్పటికే తమ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంఘటన జరిగిన తీరుపై ఆరా తీసారన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురు బాధితులను పరామర్శించి పార్టీ పరంగా ఆర్థిక సహాయం ప్రకటించారన్నారు. ఇటువంటి సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఆయా కుటుంబాల్లో ధైర్యం నింపేలా చొరవ చూపాలని ఆయన కోరారు. ఇటువంటి మానవీయ సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు పార్టీలకు అతీతంగా ఆయా కుటుంబాలకు వెన్నుదన్నుగా నిలవాలని తమ్మినేని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు సర్పంచ్లు ఎంపీటీసీలు పాల్గొన్నారు

# యువత అన్ని రంగాల్లో రాణించాలి..!!

-డి ఎస్ ఆర్ చిట్ పండ్ ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ కార్యాలయాన్ని ప్రారంభించిన

-వికారాబాద్.పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ. సుధాకర్ రెడ్డి..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** వికారాబాద్ మున్సిపల్ లోని ఎన్నెపల్లి మారుతీ షోరూం ముందు ఏర్పాటు చేసిన డి ఎస్ ఆర్ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ నూతన కార్యాలయన్ని ప్రారంభించిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా చిట్ ఫండ్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు నమ్మకంగా వ్యాపారం చేస్తే చిట్ ఫండ్ రంగంలో మంచి లాభాలు గడించవచ్చని అదేవిదంగా యువత అన్ని రంగాల్లో రానించాలని వికారాబాద్ ప్రాంతంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం. ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో చాలా అభివృద్ధి కార్యక్రమలు జరుగుతాయని, ఉద్యోగ ఉపాధి అవకాశలు ఘననీయంగా పెరుగుతాయని దీమా వ్యక్తం చేసారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, చిట్ ఫండ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆర్కతల గ్రామంలో నీటి సమస్యను తీర్చండి సార్లు..!!

-గత వారం రోజుల నుండి నీళ్లు సరిపోను లేక ఇబ్బందులకు గురవుతున్న గ్రామస్తులు

-అన్నీ ఉన్న అల్లుని నోట్లో శని అన్నట్టేనా...?

-మిషన్ భగీరథ నీళ్లు లేక అవస్థలు పడుతున్న గ్రామస్తులు...?

-గ్రామంలో బోరు బావి లో నీరు ఉన్న ఉపయోగంలో సున్నా .!!

-ప్రత్యేక అధికారులు ఉన్న పరిష్కారం కానీ సమస్య...?

-గోక్లాష్టమి రోజు నీరు లేక అవస్థలు పడుతున్న గ్రామస్తులు...!!

-మోటార్ వాహనంపై నీరు తీసుకెళుతున్న గ్రామస్తులు...!!

-చిన్న పిల్లలు సైతం మోసుకెళ్తున్న నీటి బిందెలు...?

-నీటి సమస్య ఇంతలో పరిష్కారం అయ్యేనా...?

-సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేక సమస్యల వలయంలో ఆర్కతల గ్రామం...!!







వికారాబాద్ జిల్లా **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** నవాబుపేట మండల పరిధిలోని ఆర్ కథల గ్రామంలో త్రాగడానికి నీరు లేక ఇబ్బందులకు గురవుతున్నగ్రామస్తులు మనిషి జీవన శైలిలో నీరు ఎంతో ప్రాముఖ్యమైనది. నీరు లేనిది సృష్టిలో ఏ జీవరాసి కూడా బ్రతకడం అనేది కత్తి మీద స్వాముల లాంటిది. మిషన్ భగీరథ నీరు ఇంటింటికి చేరాలని గత ప్రభుత్వం ఇంటింటికి నల్ల ద్వారా త్రాగునీరును అందిస్తున్న తరుణంలో మిషన్ భగీరథ నీరు కొన్ని సందర్భాల్లో ఆగిపోతే అనేక సమస్యల వలయంలో కొన్ని గ్రామాలుచిక్కుకుంటున్నాయి. వికారాబాద్ జిల్లా నవబుపేట్ మండల పరిధిలోని ఆర్కతల గ్రామంలో కొన్ని రోజులుగా మంచినీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్న ఏ ఒక్క అధికారి కూడా మా గ్రామం వైపు వచ్చి చూసి సమస్యను పరిష్కరించలేకపోతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో ఆర్కతల గ్రామ ప్రత్యేక అధికారి సందర్శించి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలి కానీ ఏ ఒక్క అధికారి కూడా ఈ గ్రామం వైపు రావడం లేదని పేర్కొన్నారు. కొన్ని రోజులుగా గ్రామంలో నీటి సమస్య ఉన్న సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లువ్యవహరిస్తున్నారని గ్రామస్తులుఆరోపిస్తున్నారు. అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని అన్నట్లు.... ఆర్కతల గ్రామ పరిస్థితి నెలకొందన్నారు. మిషన్ భగీరథ నీరు లేకపోయినా గ్రామంలో ఒక బోరు మరొక బావి నీరు పుష్కలంగా ఉన్న ఈ నీటిని గ్రామంలోకి సరఫరా చేయడంలో ఎందుకు విఫలమైతున్నారో అర్థం కావడం లేదని గ్రామస్తులు అంటున్నారు. ముఖ్యంగా గోకులాస్టిమి రోజు ప్రతి ఇంటిపరిశు భ్రపరచుకోవడానికి నీరు చాలా ముఖ్యమైనది కానీ ఈ పండగ రోజే నీరు లేకనానా అవస్థలుపడుతున్నామన్నారు. మంచినీరు లేక చిన్న పిల్లలు సైతం బిందెలతో నీటిని ఇంటి వద్దకు మోసుకొని వెళ్లడం జరుగుతుందని ఆరోపించారు. కొంతమంది ద్విచక్ర వాహనంపై మంచినీటిని బిందెల ద్వారా తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఇంకా కొంతమంది నీటి అవసరము కోసం పురుషులు మాత్రం రెండు బిందె మీద బిందె కలిపి రెండు బిందెలతో నీళ్లు తీసుకురావడం ఎంతవరకు సమంజసం అని ఆరోపించారు. ఇంటింటికి నల్ల అని ప్రభుత్వం నామమాత్రంగా నిర్ణయించి నట్లు కనబడుతుందినీళ్లు లేక గ్రామంలో ఎవరి ఇంటిదగ్గర బోరు ఉంటే వారి ఇంటి దగ్గర నుంచి తీసుకొని వెళ్తున్నామని ఆరోపించారు. ఇంత జరుగుతున్న ప్రత్యేక అధికారి సంబంధిత అధికారులు ఎవరు కూడా గ్రామం వైపు రాకుండా నీటి సమస్య వలయంలో అర్కతల గ్రామాన్ని నెట్టడం ఎంతవరకు సమంజసం అని పేర్కొన్నారు. గ్రామాలలోసర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పరిపాలన వచ్చిన అధికారులు ఇలాంటి సమస్యలు ఎన్ని వచ్చినా కూడా ఎందుకు స్పందించడం లేదో ఆలోచించదగ్గ విషయమని ఆరోపించారు. ప్రత్యేక అధికారుల పరిపాలనలో ఎలాంటి సమస్య తలెత్తకుండా చూసుకోవలసిన అధికారులు ఆర్కతల గ్రామాన్ని సందర్శించకపోవడం విడ్డూరమన్నారు. గ్రామంలో నీటి వసతి సౌకర్యం ఉన్న నీటి కొరతను ఏర్పడడం ఎంతవరకు సమంజసం అని పేర్కొన్నారు. ఇన్ని రోజుల నుంచి నీటి సమస్య ఉన్న ఈ గ్రామంలో ఇంతలో నీటి సమస్య పరిష్కారమైతదా...? లేదా...? అని గ్రామస్తులు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో నీటి సమస్య తలెత్తడానికి గల కారణాలను పర్యవేక్షించి గ్రామ నీతి సమస్యను తొలగించాలన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి నీరు వచ్చేలా ఇప్పటికైనా సంబంధిత అధికారులు అర్కతల గ్రామాన్ని సందర్శించితగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రేవంత్ రెడ్డి హైడ్రా దెబ్బకు ఉక్కిరి బిక్కిరి అవుతున్న కబ్జా కోర్లు




హసన్ పర్తి మండలం **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** వరంగల్ నగర పరిధిలోని 65వ డివిజన్ లోని ఎల్లాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం కార్యదర్శి వెలిసోజు బుచ్చి రాములు మాట్లాడు తూ25తారీకు నాడు పత్రికల్లో తెలిపిన విధంగా ప్రభుత్వ భూములు ప్రతి మండలంలో,ప్రతి గ్రామంలో కబ్జాకు గురైతున్నాయి వీటిని కాపాడుదాం అన్న ఆ మాటకు నిరుపేదల భూమి కబ్జాకు గురైన వ్యక్తులు సంతోషిస్తున్నారు ఎందుకంటే మా భూములు ఎక్కడికి పోవు అనే భరోసా కల్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి అభినందనలు తెలియ చేస్తూఅదే సమయంలో తేదీ 9/1/24. హైదరాబాద్ ప్రజావాణి ప్రభుత్వ కార్యాలయంలో ప్రభుత్వ భూములు పరిరక్షణ రక్షించాలని వాటికి సంబంధించిన వివరాలు ఇవ్వడం జరిగింది ఎల్లాపూర్ గ్రామపంచాయతీ చేపల బావి మరియు గ్రామపంచాయతీ అంగడి స్థలం సర్వే నంబర్ 316.లోగల 4 ఎకరాల20 గుంటల భూమిని కబ్జాదారులు సదను చేశారు వారిపై చర్యలు లేవు246/1 లో గల12 ఎకరాల 13 గుంటల భూమిలో చేపల ఉత్పత్తి కేంద్రం 1973లో అప్పుడు ఉన్నటువంటి . సుబ్రహ్మణ్యం ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ మంత్రి ఈ చేపల ఉత్పత్తి కేంద్రాన్ని మరియు ఇందిరా కాలనీ లను ప్రారంభించారు వీటికి సంబంధించిన గోదాము కలిగిరి బంగాళాను కబ్జాదారులు కూల్చి వేసినప్పుడు మేము సంఘము నుండి ఈ రెండు సర్వే నంబర్లు పై ప్రజావాణిలో తెలపడం జరిగింది వీటిపై ఇంతవరకు ఎమ్మార్వో ఆర్డీవో కలెక్టర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదుఅదే సమయంలో




వర్ధనపేట నియోజక వర్గం ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఇట్టి సమస్యలపై స్పందించి అధికారులను పంపి అట్టి కబ్జా అయినటువంటి భూమి పైకి ఎవరు పోకూడదని ఆపివేశారు రాష్ట్రంలో ఎన్నో కబ్జాలు జరిగాయి ఎన్నో అక్రమ కట్టడాలు అధికారుల లంచాలు తీసుకొని ఉంటారా. కబ్జా చేసిన వారిని అట్టి భూములకు సంబంధించి దస్తావేజులు ఎందుకు ఇవ్వమని అడుగుతలేరు ఒకవేళ దస్తావేజులు గనుక లేనట్టయితే అట్టి భూములకు ఎందుకు అద్దులు పెట్ట లేకపోయారు కాని ప్రభుత్వం ఏ అధికారినైనా ఉద్యోగాల నుండి తొలగించారా కబ్జా చేసిన వారిపై రెవెన్యూ అధికారులు ఎందుకు చర్యలు తీసుకుంట లేరు అంటే అర్థం లంచాలు తీసుకున్నట్టేనా ఒకవేళ తీసుకోకపోతే ఆ కబ్జాకోరుల పైన ఎందుకు చర్యలు తీసుకోలేదు కబ్జా అయినటువంటి భూమికి హద్దులు ఎందుకు పెట్టలేకపోయారు ఇట్టి విషయాలపై సంబంధిత అధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కచ్చితంగా అధికారులను ఆదేశించి ఉత్తర్వులు జారీ చేయాలి ఇట్టి భూములకు హద్దులు పెట్టి నా భూమిని పేదవారి సంక్షేమం కోసం లేదా ప్రభుత్వ కార్యాలయాల కోసం ఉపయోగించుకోవాల్సిందిగా మేము డిమాండ్ చేస్తున్నాం

# వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ స్థలాలు, పార్కులు కబ్జాలు చేస్తూ రేకుల షెడ్లు నిర్మిస్తున్న వ్యక్తులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి..!!

మున్సిపల్ అధికారులు నిద్రలో ఉన్నారు ..!!

ప్రభుత్వ స్థలాలు కాపాడాలని జిల్లా కలెక్టర్ ను కోరిన సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ ..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** వికారాబాద్ మున్సిపల్ పరిదిలో 34వార్డులలో ప్రభుత్వ స్థలాలు ప్రభుత్వ పార్కుల చుట్టూ పహారీ గోడలు నిర్మించాలి. కాలనీ వాసులకు పిల్లలకు అటవస్తులు ఏర్పాట్లు చెయ్యాలి. కాలనీలో రోడ్స్ మోరీలు విదిలైట్ ఏర్పాట్లు చెయ్యాలి. కానీ మున్సిపల్ అధికారులు మొద్దునిద్ర విడి, పార్కులను కాపాడాలి, అధికార పార్టీ నేతలే పార్కులను కలి స్థలాలను కొంతమంది కబ్జాలు చేస్తూ ఉంటే చూస్తూ ముగజీవల ఉన్న మున్సిపల్ అధికారులను వెంటనే సస్పెండ్ చెయ్యాలని, సిపిఎం పార్టీ గా జిల్లా కలెక్టర్ కు డిమాండ్ చస్తున్నామన్నారు లేనిచో ఆందోళనలు చేస్తామని హెచ్చరిస్తున్నాము.సిపిఎం జిల్లా నాయకులు సతీష్,అగ్బోర్, కన్నయ్య, ముత్యం, శ్రీను, నాయక్ లు పాల్గొన్నారు.

# బండి వారి గూడెం యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి



టి. నరసాపురం **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా టి. నరసాపురం మండలం బండి వారి గూడెం గ్రామంలో జరిగిన శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో గ్రామంలోని శ్రీకృష్ణ మందిరంలో విశేష పూజలు చేశారు. శ్రీ కృష్ణుని వేషధారణ చేసిన గ్రామంలోని ఆలయం దగ్గర సుమారు 1500 మందికి అన్నసంతర్పణ కార్యక్రమాలు చేశారు. అలాగే లడ్డు వేలం పాట వేశారు. గ్రామంలోనూ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది, శ్రీకృష్ణుడి ఉట్టు కొట్టే కార్యక్రమం పిల్లలు ఆటపాటలు శ్రీకృష్ణుడి వేషధారణ, పూజా కార్యక్రమాలు,ఈ కార్యక్రమంలో యాదవ కమిటీ పెద్దలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా ఈ కృష్ణాష్టమి వేడుకలు మా స్వగ్రామంలో ఘనంగా జరుపుకుంటామని కమిటీ వారు అన్నారు. భగవాన్ శ్రీకృష్ణుడు బోధించిన సత్యం, ధర్మం, న్యాయం, నైతిక విలువలు స్ఫూర్తిగా, సకల జనుల క్షేమమే ధ్యేయం కృష్ణాష్టమి వేడుకలు గోమాతలు అందరూ కూడా కుటుంబ సభ్యులతో సంతోషాలతో ఉండాలని గ్రామస్తులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యాదవ సంఘం నాయకులు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# రేపల్లె సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో భారీ మోసాలకు పాల్పడుతున్న సీనియర్ అసిస్టెంట్ రవీంద్ర




రేపల్లె **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** రేపల్లె సబ్ రిజిస్టర్ ఆఫీసులోకి ఏ సబ్ రిజిస్టర్ వచ్చినా ఈ సీనియర్ అసిస్టెంట్ కనుసన్నల్లోనే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు దాదాపు ఐదు సంవత్సరాలగా రేపల్లె సబ్ రిజిస్టర్ ఆఫీసులో పనిచేస్తూ ..భారీ అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి సంవత్సరం క్రితం అప్పుడున్న సబ్ రిజిస్టార్ తో కలిసి భారీగా లిటికేశన్ ల్యాండ్లు, ప్రవేట్ ఫైనాన్స్ కంపెనీలతో కుమ్మక్కై తప్పుడు మార్ట్ గేజ్ రిజిస్ట్రేషన్ చేసి అవకతవకలకు పాల్పడినట్లు సమాచారం బాధితులు వాపోతున్నారు యవ్వ రై నా రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి వస్తె వారిని ఇబ్బందులకు గురి చేయడమే సీనియర్ అసిస్టెంట్ లక్ష్యం. కృష్ణాజిల్లా నాగాలంక మండలం నంగి గడ్డ గ్రామానికి చెందిన చెన్ను విజయ కి చెందిన 49/11 సర్వే నంబర్ లో 11 సెంట్లు స్థలం ఉంది ఆమె రిజిస్ట్రేషన్ చేయకుండానే మణిపురం ఫైనాన్స్ కంపెనీకి రేపల్లె రిజిస్టర్ ఆఫీస్ నుంచి 11/1/23 న మార్ట్ గేజ్ చేశారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసారు. ల్యాండ్ ఓనర్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ కి వచ్చి తమ్మేసి సంతకాలు చేయాల్సి ఉంటుంది. కానీ రేపల్లె సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో ల్యాండ్ ఓనర్ రాకుండానే రిజిస్ట్రేషన్లు చేసేస్తున్న వైనం బట్టబయలు అయి ది మార్ట్ గేజ్ పేరుతో ప్రవేట్ బ్యాంకులతో కుమ్మక్కై ఒక సర్వే నెంబర్ రిజిస్ట్రేషన్ చేయించాల్సి ఉండగా వేరే సర్వే నెంబర్ కూడా వేసి ఫైనాన్స్ కంపెనీలకు మార్ట్ గేజ్ చేస్తున్న వైనం. బాధితులు దానిపై అడిగితే మాకు సంబంధం లేదు బ్యాంకు వాళ్ళు లేదా కోర్టులో చూసుకొండని తల తిక్క సమాధానం చెబుతున్న సీనియర్ అసిస్టెంట్ రవిద్ర ఇలా తప్పుడు రిజిస్ట్రేషన్ చేయటం వల్ల బాధితులు కోర్టుకు వెళ్లలేక రిజిస్ట్రేషన్ ఆఫీసు కు తిరగలేక ననా ఇబ్బందులు పడుతున్నట్లు. బాధితులు విలపిస్తున్నారు. వేరు వేరు జిల్లాలలో లిటికేషన్ ల్యాండ్లను సైతం ఈ సీనియర్ అసిస్టెంట్ డీల్ కుదుర్చుకొని రేపల్లెలో రిజిస్ట్రేషన్లు చేపిస్తున్న వైనం.లిటిగేషన్ ల్యాండ్ల రిజిస్ట్రేషన్ చేసినందుకు భారీ మొత్తంలో ముడుపులు ముడతన్నట్లు ఆరోపణవున్నాయి న్యాయం జరగకపోతే కోర్టుని ఆశ్రయిస్తామంటున్న బాధితులు. ఈ సీనియర్ అసిస్టెంట్ ఆస్తుల కోట్ల రూపాయల్లో కూడగట్టినట్లు ప్రచారం జరుగుతుంది. ఏ సీ బి అధికారులతో విచారణ జరిపించాలని బాధితులు కోరుతున్నారు..

# రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం చెక్కుల పంపిణీ.....

– తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్....




రామగుండం **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** సెక్రటేరియట్ లో సివిల్స్ సాధించాలనుకునే తెలంగాణ యువతకు ఆర్థిక ఇబ్బందులు ఆటంకంగా మారకూడదనే ఉద్దేశంతో సింగరేణి సంస్థ సౌజన్యంతో "రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం" పథకం ద్వారా అర్హులకు ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయ పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం తెలంగాణ సెక్రటేరియట్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, సింగరేణి కాలరీస్ సంస్థ సి ఎం డి బలరాం నాయక్ , డైరెక్టర్లు , ఇతర మంత్రులు, కోల్ బెల్ట్ ఎమ్మెల్యే లు పాల్గొన్నారు.

## మర్రిగూడెం జనసేన గ్రామ ప్రెసిడెంట్ పూనెం ఆదిత్య ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్లు పంపిణీ



టి నరసాపురం **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా టి. నరసాపురం మండలం మర్రిగూడెం గ్రామ పంచాయతి లోని పూనం మాదిత్య అధ్యక్షతన సున్నాపురాళ్లపల్లి, లంకలపల్లి, సంగరావుపేట గ్రామంలో వాలీబాల్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది, జనసేన గ్రామ ప్రెసిడెంట్ పూనెం ఆదిత్య తన సొంత ఖర్చులతో ఎన్నో సేవా కార్యక్రమాలు మర్రిగూడెం పంచాయతీలో చిర్రి బాలరాజు ఆదేశాల మేరకు సుమారు 6000 రూపాయల ఖర్చుతో యువతను ప్రోత్సహిస్తూ కిట్లు పంపిణీ చేయడం జరిగింది, గ్రామంలోని డెంగ్యూ భారిన పడినటువంటి కుటుంబానికి 4000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజుకి ప్రతి సంవత్సరం కూడా



వృద్ధులకు దుప్పట్లు బట్టలు నిత్యవసర వస్తువులు అందించడం జరుగుతుంది,ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అడుగుజాడల్లో నడుస్తూ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ముందుకు వెళుతున్న మర్రిగూడెం జనసేన గ్రామ ప్రెసిడెంట్ గ్రామ పెద్దలు పలువురు అభినందించారు. అలాగే రానున్న రోజుల్లో మర్రిగూడెం గ్రామం నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. ఆదిత్య రానున్న రోజుల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.మర్రిగూడెం, సున్నపురాలపల్లి, సంగారావుపేట, గట్టు గూడెం గ్రామాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో, తుట్టి మహేష్, మడకం కృష్ణ, జెవిడి విజయ్, కాక శివరామకృష్ణ, తుత్తర పూడి ప్రవీణ్, సోడం రాజేష్, నారం బుజ్జి, ధారబోయిన చిన్న, ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మదర్ తెరిస్సా సేవా గుణాలను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలి

### కల్లుగీత డిపార్ట్మెంట్ సెల్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్



**ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** మదర్ తెరిసా సేవా గుణాలు ప్రతి మనిషిలో ఉండాలని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజ్ గౌడ్ పిలుపునిచ్చారు. మదర్ తెరిసా 114వ జయంతి వేడుకలను పురస్కరించుకొని వనపర్తి జిల్లా అమరచింత పట్టణంలో సోమవారం నవోదయ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు పేదలకు చీరల పంపిణీ కార్యక్రమం అని చేపట్టారు. ఈ కార్యక్రమానికి నాగరాజు గౌడ్ తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ స్థానిక ఎస్సై బి సురేష్ హాజరయ్యారు. మదర్ తెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో



నాగరాజు గౌడ్ మాట్లాడుతూ 75 సంవత్సరాల క్రితమే మదర్ తెరిసా కలకత్తా నగరంలో కుష్టు వ్యాధిగ్రస్తులకు ఎలాంటి మాస్కులు బ్లౌజులు పరికరాలు లేకుండా రోగులకు ఆమె సేవ చేసిందని గుర్తు చేశారు. అలాంటి సేవా తత్పరులు నేడు లేకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. మనలో కూడా ఒక మదర్ తెరిసా ఉండాలని ఆయన కోరారు. అప్పుడే సమాజంలో మానవత్వం అనేది మిలిగిపోతుందని అన్నారు. నేడు అత్యాధునిక పరికరాలతో నర్సులు డాక్టర్లు రోగులకు సేవ చేస్తున్నారని ఆనాడు ఎలాంటి పరికరాలు లేకుండా ఆమె కుష్టి రోగులను చేరదీసిన వైనాన్ని గుర్తు చేశారు. నేడు చిన్న రోగం వచ్చిన వృద్ధులను అనాధాశ్రమంలో లేదా ఆసుపత్రుల్లో చేర్చి చేతులు దులుపుకుంటున్న వ్యక్తులు ఈ సమాజంలో ఉన్నారని ఆయన అన్నారు. ఆమె చూపిన సేవ లను ప్రపంచమంతా ఆచరిస్తుందన్నారు సమాజంలో ఎవరికి ఆపద వచ్చిన స్పందించాలని 2004లో సికింద్రాబాద్ లోని గాంధీ నీలోఫర్ ఆసుపత్రిలో కాలిన గాయాలతో వ్యక్తి వచ్చాడని అప్పుడు అప్పటి ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కుమారుడు అనిల్ కుమార్ యాదవ్ రాజ్యసభ సభ్యులు తాను కలసి కాలిన గాయాలతో ఉన్న వ్యక్తిని ఆసుపత్రికి పైకి తీసుకెళ్లినట్లు గుర్తు చేశారు. తల్లిదండ్రులను అనాధాశ్రమం చేర్చే కొడుకులకు వారి కుమారులు అనాధా శ్రమంలో చేరుస్తున్అనాధాశ్రమంలో చేసుకోవాలని అన్నారు. రాబోయే రోజుల్లో అమరచింత ఇతర ప్రాంతాల్లో ఉన్నటువంటి ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించేందుకు తాను ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తానని ఆయన అన్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ ఎస్సై సురేష్ మాట్లాడుతూ కన్న తల్లిదండ్రులను అనాధ ఆశ్రమంలో వదిలి వేస్తున్న రోజులను తలుచుకొని ఆవేదన వ్యక్తం చేశారు. మనం ఎలాంటి సమాజంలో బతుకు తున్నామో అర్థం అవుతుందన్నారు. మదర్ తెరిసా ఆశయాలతో ప్రతి ఒక్కరు ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఏర్పాటుచేసిన పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నవోదయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు శ్యాంసుందర్ కార్యదర్శి సామ్ సన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేజీ మహేందర్రెడ్డి పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ బీఆర్ఎస్ నాయకులు నాగభూషణం గౌడ్ సిపిఎం నాయకులు అజయ్ కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ బీసీ సెల్ అధ్యక్షులు ప్రకాశం హనుమంతు నాయక్ పోసిరి గారి విష్ణు ఐఎన్ టి యు సి మండల అధ్యక్షులు దాసు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## స్ప్రింగ్ ఫీల్డ్స్ స్కూల్ లో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

### కృష్ణ మరియు గోపిక వేషధారణ, చిన్నారులు..

నిజామాబాద్ జిల్లా **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాందేవ్ వాడ లో స్ప్రింగ్ ఫీల్డ్స్ స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులు శ్రీ కృష్ణ మరియు గోపిక వేషధారణలో, చిన్ని కృష్ణుని వేషం మరియు చిన్ని గోపికల వేషధారణలో అందరిని ఆకట్టుకున్నారు, ఉట్టి కొట్టి చక్కటి డాన్సులు వేస్తూ తల్లిదండ్రులను ఉపాధ్యాయులను ఆకట్టుకున్నారు అనంతరం స్కూల్ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులను అభినందించారు ఎందుకు సహకరించిన స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు స్కూల్లోని టీచర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు, చదువుతోపాటు ఆటపాటలు విద్యార్థులకు నేర్పించడం వారిలో ఉన్న టాలెంట్ ను బయటకు తీయడం ఇదొక వేదికగా







అనుకోవచ్చు అని ఆయన అన్నారు ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు జరిపిస్తామని ఆటలు పాటలు మరియు ఇతర యోగ మొదలవు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు

## అంగన్వాడి కేంద్రాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



అమరచింత వనపర్తి జిల్లా **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో సోమవారం అంగన్వాడి టీచర్లు తమ తమ కేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని 6వ, 8వ అంగన్వాడి సెంటర్లలో టీచర్లు వెంకటేశ్వరమ్మ బాలేశ్వరమ్మ చిన్నారులకు శ్రీకృష్ణుడు గోపికల ఆకారంలో వేషధారణలు వేశారు. సెంటర్ల వద్ద చిన్నారుల వేషధారణలు కాలనీలోని పలువురిని ఆకట్టుకున్నాయి.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సి.ఏం. ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్...



రామగుండం **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** రామగుండం, అంతర్గాం మండలం, పాలకుర్తి మండలం సంబంధించిన అనారోగ్యం కారణంగా వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొంది, ఆర్థిక సహాయం కింద సి.ఏం సహాయక నిధి చెక్కులను రూ 61, 70000(అరవై ఒక్క లక్ష డెబ్బై వెలు) విలువ గల సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులతో కలిసి పంపిణీ చేసిన రామగుండం శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాకూర్. ఈ సంధర్భంగా గౌరవ ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ గారు మాట్లాడుతూ.సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు రామగుండం 108 లబ్ధిదారులు , పాలకుర్తి మండలం 32 లబ్ధిదారులు, అంతర్గాం మండలం 30 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. రామగుండం మండలం మరియు అంతర్గం పాలకుర్తి మండలం చెందిన వారు అనారోగ్యం కారణంగా వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందగా వారికి అయినటువంటి ఖర్చులను సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న వారికి రామగుండం రూ.45,00000 ) నలభై అయిదు లక్షలు పాలకుర్తి మండలం (8,76000 ఎనిమిది లక్షల డెబ్బై ఆరువేల



మరియు అంతర్గాం మండలం (802000)ఎనిమిది లక్షల రెండు వేలు)(విలువ గల సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర రాష్ట్రాల కన్నా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందు ఉండే దిశలో వెళు తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం రామగుండం నియోజకవర్గం జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు కూడా సహకరించాలి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని పేదవారికి అందులో చూడాలి అని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు. రామగుండం నియోజకవర్గం లో అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇల్లు ఇస్తాం ఎవరు కూడా అధైర్య పడదు ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు. అని అలాగే గత బి.అర్.ఎస్ ప్రభుత్వం రైతులకు చేసిన రుణమాఫి పెద్ద బోగస్ అని విమర్శించారు. పేదల పక్షాన కొట్లాడే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయడం జరిగింది అన్నారు. రానివల్ల కూడా వస్తువులలో అందుతుంది అన్నారు. 2014 సంవత్సరంలో ఏర్పాటైన బీఆర్ఎస్ గవర్నమెంట్ రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని రైతులను మోసం చేసిందని,టిఆర్ఎస్ గవర్నమెంట్ హయాంలో,రైతులు పండించిన వడ్లను రైస్ మిల్లర్లతో కుమ్మక్కై కమిషన్ల రూపంలో రైతుల రక్తాన్ని తాగారని అన్నారు. దేశంలో ఉన్న బిజెపి పార్టీ కూడా ఏ రాష్ట్రంలో ఏకకాలంలో రుణమాఫీ చేయలేదని, అది కాంగ్రెస్ పార్టీకే సాధ్యమైందని అన్నారు. దాదాపు 31 వేల కోట్ల రూపాయలను రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ చెప్పిన ఆరు గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు..త్వరలోనే నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు ,వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## జీజీహెచ్ డైట్ సప్లై టెండర్లు రద్దు చేయాలి



నిజామాబాద్ **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డైట్ సప్లై టెండర్లను పూర్తిగా రద్దు చేయాలని, ప్రజా పాలన రాష్ట్రంలో వచ్చింది కానీ నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి ఇంకా రాలేదని డైట్ టెండర్ లో పాల్గొన్న టెండర్ దారులు అంబేద్కర్ ఎస్.సి. లెబోర్ కాంట్రాక్ కో-ఆప్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షులు నాయుడు రాజు మాల మహానాడు నాయకులు ఆరోపణ చేశారు. నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెండర్ నోటిఫికేషన్ కు ముందు నుండే కొందరు అధికారులు టెండర్ దారులతో కుమ్మక్కై గతంలో డైట్ సప్లై చేసిన వారికి టెండర్ ధక్కేలా అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) టెండర్ దరఖాస్తు ఫారాలు పూర్తిగా ఎవరికి అర్థం కాని పద్ధతిలో పదజాలాన్ని సమకూర్చారని అదే టెండర్ దరఖాస్తు ఫారం వరంగల్ కు చెందినవి పూర్తి పదజాలం అర్థమయ్యే రీతిలో ఉందని, అంతేకాకుండా శు క్రవారం జరిగిన స్క్రుటిని లో నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి సంబంధించిన అధికారులు స్క్రుటిని చేయకుండానే ఇతర ప్రాంతాలలో పనిచేసే అధికారులను స్క్రుటినీకి పిలిపించి టెండర్ లో పాల్గొన్న వారికి, మీరు సక్రమంగానే దరఖాస్తు చేసుకున్నారా జీఎస్టీ చెల్లింపు చేస్తున్నారా..., ఐటీ చెల్లిస్తున్నారా..., మీకు అనుభవం ఉందా... అని అన్ని సక్రమంగా ఉన్నాయా అని పదేపదే ప్రశ్నించినప్పటికీ, గతంలో టెండర్ పొందిన వారికి మాత్రం, ఏమాత్రం ప్రశ్నించకుండానే అన్నియు సక్రమంగానే ఉన్నాయని తెలిపారని ఆరోపించారు. అంతేకాకుండా గతంలో డైట్ సప్లై చేసిన వారు పైన కొన్ని పత్రికలలో ఆరోపణలు ఉన్నాయి, అదేవిధంగా ఆసుపత్రికి వచ్చిన వారు పురుగుల ఆహారం తినలేమని సరైన నాణ్యంతలేని ఆహారాన్ని రోగులకు అందజేయడం వంటివి ఎన్నో చేశారని ఆరోపణలు ఉన్నప్పటికీ ఆదికారులు పట్టించుకోకుండా,, వారికే టెండర్ దక్కేలా కొందరు అధికారులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు అని, ఇప్పటికైనా దీనిపైన జిల్లా కలెక్టర్ గారూ దృష్టి సారించి ఈ టెండర్లను పూర్తిగా రద్దుచేసి మళ్లీ కొత్త టెండర్లకు ఆహ్వానం పలకాలని కోరుతున్నాము అని అన్నారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం మహిళా సంఘాలకే టెండర్లు ఇవ్వాలని ఆలోచన సచివాలయంలోనూ, కలెక్టరేట్ కార్యాలయంలోనూ క్యాంటీన్లను వారికి అప్ప చెప్పిన విధంగానే ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో కూడా వారికి అప్పచెప్పాలని అన్నారు. గతంలో మాజీ మంత్రిగా పనిచేసిన సుదర్శన్ రెడ్డి ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశంతో వైద్య కళాశాలను, ప్రభుత్వ ఆసుపత్రిని ఇంత పెద్ద మొత్తంలో ఏర్పాటు చేయించారు, అంతే కాకుండా ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కూడా ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని, ఆసుపత్రికి వచ్చిన వారికి అందించాలని అందులో ఎటువంటి అవకత అవకలు జరిగిన క్షమించమని, వారి పైన కఠిన మైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయుడు రాజు, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల కిష్టయ్య, బీసీ నాయకులు దేవేందర్ యాదవ్, కాంగ్రెస్ ఎస్టి సెల్ నగర అదక్షులు సుభాష్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తారు రోడ్డు వేపియ్యాలనీ పెద్దపల్లి ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేత

### -పెద్దాపూర్ కుర్మపల్లి ప్రజలు



జూలపల్లి,**ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** పెద్దపల్లి నియోజకవర్గం లోని, జూలపల్లి మండల, పెద్దాపూర్ గ్రామ అనుసంధానమైన కుర్మపల్లిలోని గ్రామస్తులు గత ఇరవై సంవత్సరాలుగా సరైన రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలుపుతూ, వర్షాకాలం మొదలు ముగింపు వరకు రోడ్డంతా గుంతలుగా మారి వాహనదారులకు, పాదచారులకు నడవలేని పరిస్థితి ఏర్పడి, విద్యార్థులు పాఠశాలకు వెళ్లే క్రమంలో నడవలేని పరిస్థితి ఏర్పడుతుందని తెలుపుతూ, పెద్దాపూర్ నుండి కుర్మపల్లి వరకు మరియు కుర్మపల్లి ఇండ్ల వద్ద నుండి చొప్పదండి వెళ్లే తారు రోడ్డు వరకు సిసి రోడ్డు గానీ, బీటీ రోడ్డు గాని వేసి గ్రామస్తుల బాధలు తీర్చుటకై కుర్మపల్లి గ్రామస్తులు అందరూ కలిసి పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావుని వారి నివాసం శివపల్లి లో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కుర్మపల్లి కుల పెద్దలు రాజన్నల మల్లయ్య, రాజయ్య, రాజలింగు, ఎల్లయ్య, లక్ష్మీరాజం, తిరుపతి గ్రామస్తుల బైర కొమురయ్య, ఎల్లయ్య, తిరుపతి మరియు రాజన్నల శంకర్, శేఖర్, సతీష్, అంజయ్య, ఎగుర్ల కుమారస్వామి, ఓరుగల తిరుపతి, తొంటి రమేష్ పాల్గొన్నారు..

## పేకాట శిబిరంపై దాడి 14 మంది అరెస్ట్



వేటపాలెం,**ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** మండలంలోని కటారి పాలెం గ్రామంలో పేకాట శిబిరం నిర్వహిస్తున్నారని అందిన విశ్వసనీయ సమాచారం మేరకు వేటపాలెం ఎస్ఐ ఎం వెంకటేశ్వర్లు సోమవారం సిబ్బందితో దాడి నిర్వహించి 14 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ జూదరుల వద్ద నుండి రూ 11,100/- స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన పేకాట, జూదం, సింగిల్ నెంబర్ వంటివి నిర్వహించిన లేక పాల్గొన్న వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ హెచ్చరించారు. ఎక్కడైనా ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## శ్రీ మురళి కృష్ణ ఆలయం లో జరిగిన శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న మనాలి ఠాకూర్....

రామగుండం **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** శ్రీ కృష్ణ జన్మాష్టమి ని పురస్కరించుకొని స్థానిక గోదావరిఖని మార్కండేయా కాలనీ లోని శ్రీ మురళి కృష్ణ ఆలయం లో జరిగిన శ్రీ కృష్ణ జన్మాష్టమి కార్యక్రమం లో పాల్గొని ప్రతేక పూజల్లో పాల్గొనడం జరిగింది.అనంతరం స్వామి వారి పల్లకి సేవలో పాల్గొని స్వామీవారి పల్లకి మోయడం జరిగింది. అనంతరం ఉట్టి



కార్యక్రమం లో పాల్గొని ఉట్టి కొట్టడం జరిగింది.కార్యక్రమం అనంతరం మనాలి ఠాకూర్ మాట్లాడుతూ. శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. ఈ ఆలయానికి యే అవసరం ఉన్న శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ దృష్టికు తీసుకు రావాలని ఈ ఆలయ సేవలో తాము యల్లపుడు ఉంటామని చెప్పడం జరిగింది.



## భక్తి శ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు...

రేపల్లె **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం భూమి మీద అవతరించిన శ్రీకృష్ణ భగవా స్నుడి జన్మదిన వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు, రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్. టిడిపి నాయకులు కార్యకర్తలు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు వైసీపీ నాయకులు వచ్చి శ్రీకృష్ణ భగవానుకి ప్రత్యేక పూజలు నిర్వహించరు, జయంతి వేడుకలకు వచ్చినబక్తులు స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను సేకరించారు

## పాడిపంటలకు,సిరిసంపదలకు సంకేతం తీజ్ పండుగ



టీ నర్సాపురం**ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా టీ నర్సాపురం మండలం కృష్ణాపురం లంబాడీ తండాలు పాడి పంటలతో వెల్లివిరియాలని, గ్వార్ ప్రజలు సిరిసంపదలతో తులతూగాలని, బంజారా జాతి కీర్తిప్రతిష్టలతో వర్ధిల్లాలని కోరుకుంటూ కృష్ణాపురం గ్రామంలో తొమ్మిది రోజుల పాటు తీజ్ దీక్ష పూర్తి చేసుకున్న బంజారా ఆడబిడ్డలు 26-08-2024న తీజ్ ధర్మ దీక్షను విరమించారు. ఈ సందర్భంగా బంజారా బజరంగీ భేరి సంఘం ఆధ్వర్యంలో తీజ్ బుట్టలను తీన్మార్ దప్పులతో, బంజారా నృత్యాలతో



ఊరంతా ఊరేగింపు చేసి తీజ్ లను రాళ్ళ చెరువులో నిమజ్జనం చేశారు. బంజారా బజరంగీ భేరి జిల్లా నాయకులు భూక్యా నాగరాజు నాయక్ మాట్లాడుతూ బంజారా ప్రజలు తమ ఆడబిడ్డలను ఏడు భవానీల రూపంలో అపురూపంగా చూసుకుంటారని, చిన్నప్పటి నుండి ధైర్యసాహసాలు నూరి పోస్తారని, ఎన్ని కష్టాలు వచినా ఎదుర్కొనేలా సిద్ధం చేయడానికి తీజ్ పండుగను కన్యలైన ఆడపిల్లలతో చేయిస్తారని అన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి బి.వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న బంజారాలు తీజ్ పండుగను అంగరంగవైభవంగా చేసుకుంటారని, ఈ పండుగను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బంజారాల జాతీయ పండుగగా గుర్తించి, తీజ్ గుడులను నిర్మించుకోవడానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు. సంఘ కోశాధికారి ధరావత్ రవి నాయక్ మాట్లాడుతూ బంజారాల సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచంలోనే భిన్నమైనవని ప్రకృతితో ముడిపడి, ప్రజల జీవన విధానాలను నడిపిస్తాయని, ఏ కాలానికి ఏ పంట అనుకులమో తెలుసుకుని ఆ పంటలను వేసే శాస్త్రీయమైన పండుగ తీజ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తీజ్ ధర్మ దీక్ష చేసిన ఆడబిడ్డలకు బంజారా బజరంగీ భేరి నాయకులు కాళ్ళు కడిగి, నూతన వస్త్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో భూక్యా బిగనాథం, ధరావత్ హంక్యా, శ్రీనివాస్ నాయక్, బంగారయ్య, బోడా విమలావతి, జరభల కృష్ణ, భద్రమ్మ, కృష్ణలీల, భూక్యా నాగమణి, భాగ్య, తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్దఎత్తున పాలుగొన్నారు.

## మదర్ థెరిసా 114వ. జయంతి

**-ఆమె ప్రపంచ శాంతిని ప్రోత్సహించేది,**

**పేదల కోసం తన జీవితాన్ని అంకితం చేసింది..**

**-మధర్ థెరిస్సా 1979 లో నోబెల్ శాంతి బహుమతిని పొందారు...**

**-అసాధారణ జీవితాన్ని గడిపిన గొప్ప సంఘ సంస్కర్త మధర్ థెరిసా...**

**-మంచికట్ల దయాకర్....**



రామగుండం **ఆగస్టు 26 జనం రిపోర్టర్ :** ప్రపంచంలోని అత్యంత పేద, అత్యంత బలహీనమైన ప్రజల కోసం మదర్ థెరిసా యొక్క జీవితకాల అంకితభావం లెక్కలేనన్ని మిలియన్ల మందికి స్ఫూర్తినిచ్చిందని, నియోజకవర్గ ఐక్య సచ్చంద సంఘాల అధ్యక్షులు మంచికట్ల దయాకర్, మద్దెల దినేష్, సుద్దాల అనురాజులు పేర్కొన్నారు. సోమవారం రోజున రామగుండం తాబిత ఆశ్రమంలోని మధర్ థెరిస్సా విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, అనంతరం వారు మాట్లాడుతూ. ఆగస్ట్ 26, శాంతి, దయ, సంతోషాలకు ప్రతిరూపమైన మదర్ థెరిసా 114వ. జన్మదినోత్సవం అని పేర్కొన్నారు. కలకత్తాలో సెయింట్ థెరిసా అని కూడా పిలుస్తారు. ఆమె అసాధారణమైన అంకితభావం, త్యాగం ఆమెను మానవతా సేవకు అంతర్జాతీయ చిహ్నంగా మార్చిందని, అన్ని మతాలలోని నిరుపేదలకు ఆమె అందించిన ప్రేమ, కరుణ ఆమెకు 1979లో నోబెల్ శాంతి బహుమతిని సంపాదించిపెట్టిందన్నారు. మధర్ థెరిస్సా పూర్తిగా పేదలకు విరాళంగా ఇచ్చిందనీ, వారు పేదలు, వెనుకబడిన వారి పట్ల కరుణతో కూడిన శ్రద్ధకు చిహ్నం అన్నారు. మధర్ థెరిస్సా రిసా స్ఫూర్తితో నేడు దేశవ్యాప్తంగా అనేక మైనటువంటి స్వచ్ఛంద సంస్థలు ఆవిర్భవించి అట్టడుగు వర్గానికి చెందిన నిరుపేదలు, అన్నార్తులకు, అభాగ్యులకు, నిరాశ్రయులకు దేశవ్యాప్తంగా స్వచ్ఛంద సంఘాలు అండగా నిలుస్తున్నాయని వారన్నారు. అనంతరం ఆశ్రమంలోని పిల్లలందరికీ పండ్ల పంపిణీ చేసి, అన్నదానం చేయడం జరిగిందన్నారు.

## నాగరప్పమ్మతల్లి కొలుపులలో దద్దాల



కనిగిరి ఆగస్టు 26 జనం రిపోర్టర్ : పిసిపల్లి మండలం గుదేవారిపాలెంలో శ్రీ నాగరప్పమ్మ తల్లి కొలుపులలో కనిగిరి వైసిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీపల్లి జడ్పిటిసి ఓకే రెడ్డి,పీసీపల్లి మండల పార్టీ అధ్యక్షులు బొర్రా రెడ్డి, వైసీపీ నాయకులు కటికల వెంకటరత్నం, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలురెడ్డి,వాకమల్లు రాజశేఖర్ రెడ్డి, ముద్దపాడు సర్పంచ్ అరుణ రాజశేఖర్ రెడ్డి, చెన్నూపాటి వెంకట్రావు,రేగుల బాలయ్య,శ్రీకాంత్ చౌదరి, మారెళ్ల సర్పంచ్ పరిమి వెంకట్రావు,రేగుల సుధాకర్, గుదే వీరయ్య, కుందూరు సుబ్బయ్య, మ క్కెన బాలకృష్ణ, మన్నెం వెంకట్రావు, ఏనుగంటి సుబ్బారావు, గుదే కోటేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు

## ధర్మాజీగూడెం పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు చేపట్టిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.వెంకన్న ని కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ నాయకులు ..



లింగపాలెం,ఆగస్టు 26 జనం రిపోర్టర్ : లింగపాలెం మండలం ధర్మాజీగూడెం పోలీస్ స్టేషన్ చట్టాన్ని నిష్పక్షపాతంగా సమర్థించడం,అమలు చేయడం,ప్రజల జీవితాలు, స్వేచ్ఛ,ఆస్తి,మానవ హక్కులు మరియు గౌరవాన్ని రక్షించడం,పబ్లిక్ ఆర్డర్‌ను ప్రోత్సహించడం,సంరక్షించడం,అంతర్గత భద్రతను పరిరక్షించడం ,యువత మత్తు పదార్థాలకు బానిస కాకూండా అన్ని ఉద్యోగ, క్రీడా రంగాల్లో ప్రోత్సాహం ఇస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి అను నిత్యం పెద్ద పీట వేయాలని విజ్ఞప్తి చేస్తూ సన్మానించిన చింతలపూడి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లి శ్రీను,మండల బీసీ సెల్ అధ్యక్షులు తాళం సోంబాబు,షేక్ కర్రీముల్లా,పొదిల జేమ్స్,కూచింపూడి ఆశీర్వాదం,బుల్లా మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే జగ్గంపేట, కిర్లంపూడి లో అన్నా క్యాంటీన్ల ఏర్పాటు

### కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



కాకినాడ జిల్లా, జగ్గంపేట, ఆగస్టు 26 జనం రిపోర్టర్ : స్థానిక కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్ద ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు ఈ వారం ఆర్థిక సహాయం అందించిన ధాత జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ ముసిరెడ్డి ఆంజనేయుల కుమారుడు కాట్రావులపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, ముసిరెడ్డి నాగేశ్వరరావు సోదరుడు ఆదినారాయణ, శ్రీనివాస్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదల నోటి కాడ అన్నం లాగి అన్న క్యాంటీన్లు రద్దు చేసినందుకు నిరసనగా జగ్గంపేటలో గత సంవత్సరం 8 మాసాలుగా అన్నా క్యాంటీన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం జగ్గంపేట, కిర్లంపూడి లలో అన్నా క్యాంటీన్ సెకండ్ ఫేజ్ లో ఏర్పాటు చేసేందుకు ఏర్పాటు చేస్తుందని అందులో భాగంగా స్థల పరిశీలన కూడా చేశామని ప్రభుత్వం అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో ఈ అన్నా క్యాంటీన్ కొనసాగుతుందని ఈ వారం కాట్రావులపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆర్థిక సహాయంతో ఈ అన్న క్యాంటీన్లో పేదలకు అన్నదానం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం,కొత్త కొండబాబు, అడబాల వెంకటేశ్వరరావు, జాస్తి వసంత్, దేవరపల్లి మూర్తి, బచ్చల సుధీర్, వేములకొండ జోగారావు, దాపర్తి సీతారామయ్య, కోడూరి రమేష్, ఎండి కాజా, సాంబత్తుల చంద్రశేఖర్, శాస్త్రి, హరి గోపాల్, నాగిరెడ్డి అనిల్,ప్రేమ స్వరూప్ బుజ్జి, తుమ్మల కిషోర్, వాన శెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజం కొరకు కృషి చేద్దాం.





బాపట్ల ఆగస్టు 26 జనం రిపోర్టర్ : ఆరోగ్యవంతమైన సమాజం కొరకు కృషి చేద్దామని కర్లపాలెం ఎస్సై రవీంద్ర అన్నారు. మదర్ తెరిసా జయంతి సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ దగ్గర ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కర్లపాలెం శాఖ వారు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై ని మర్యాద పూర్వకంగా కలిసి ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో శాంతియుతమైన సమాజం కొరకు అందరూ కలిసి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఈ పోలీసు రావు. ఎం పరమ. డి ధనంజయ్. బి రాజేష్. వి వెంకట్నాథ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రాచీన కళలు కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉంది

### భరతనాట్యంలో ప్రతిభ కనబరుస్తున్న పిల్లలను అభినందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



కాకినాడ జిల్లా, జగ్గంపేట, ఆగస్టు 26 జనం రిపోర్టర్ : జగ్గంపేట మండలం లో శ్రీ సీతారత్న లలిత కళా నృత్య నికేతన్ నాట్యాచారిణి ముళ్ళపూడి విజయ లక్ష్మి ఆధ్వర్యం లో కేరళ లో జూన్ నెల 12 వ తారీఖున పేరేన్గొట్టుకర దేవస్థానం లో జరిగిన "భారత నృత్యోత్సవం" పేరిట జరిగిన కార్యక్రమానికి మన జగ్గంపేట నుండి 21 మంది పిల్లలు తమ కూచిపూడి నృత్య ప్రదర్శనను 96 వ రోజున చేసారు.ఈ మొత్తం 100 రోజుల కార్యక్రమాన్ని యూనివర్సల్ రికార్డు ఫోరం వాళ్ళు గుర్తించి "వరల్డ్ రికార్డు" గా ఈ కార్యక్రమాన్ని గుర్తించి పార్టిసిపేట్ చేసిన కళాకారులందరికీ వారి పేరుతో వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్స్ అందచేసారు.మన జగ్గంపేట కు చెందిన చిన్నారులు ప్రపంచ వ్యాప్తంగా రికార్డు సాధించిన ఈ కార్యక్రమం లో పాల్గొనడం మన జగ్గంపేటకే గర్వకారణం.అటువంటి పిల్లలకు ఇచ్చిన సర్టిఫికెట్స్ ను జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతుల మీదుగా సర్టిఫికెట్ లను నాట్య ప్రదర్శన చేసిన పిల్లలకు రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రాచీన కళ లైన ఈ నృత్య కళ ను జాగ్రత్తగా కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని దానికోసం తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని నెహ్రూ చెప్పారు.ఈ కార్యక్రమంలో నాట్యా చారిణి ముళ్ళపూడి విజయలక్ష్మిని జ్యోతుల నెహ్రు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమాలలో కేరళ లో నృత్యం చేసిన పిల్లలు ఐశ్వర్య,చిన్మయి,ఈశ్వరి,సత్య ప్రణవి, పావని, కీర్తి, ఉష, తేజు, భవ్య, అపూర్వ సాధ్వి, జాహ్నవి,శాంతి,తేజస్వి, శా న్వి, పూజిత,హారిక, జాస్మి, నాగశ్రీ,విఘ్నరాఘవి,మోహనలు మరియు పిల్లల తల్లితండ్రులు మామిళ్ళపల్లి అయ్యప్ప,మా టీవీ కృష్ణ,కిరణ్,దేవి,ప్రసాద్ లు పాల్గొన్నారు. నాట్యమ్ చేస్తున్న పిల్లలను,వారిని ప్రోత్సహిస్తున్న తల్లితండ్రులను జ్యోతుల నెహ్రూ, నవీన్ అభినందించారు.ఈ కార్యక్రమం లో మారిశెట్టి భద్రం,.అప్పలరాజు,వేములకొండ జోగారావు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి , కుంచె తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత టెట్, డీఎస్సీ కోచింగ్ సెంటర్లో తెలుగు మెథడాలజీ , సోషల్ మెటీరియల్ పంపిణీ చేసిన జ్యోతుల లక్ష్మీదేవి, అనీష్ నెహ్రూ



కాకినాడ జిల్లా, జగ్గంపేట, ఆగస్టు 26 జనం రిపోర్టర్ : స్థానిక గోకవరం రోడ్ లోని కాపు కళ్యాణ మండపంలో జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న ఉచిత టెట్, డీఎస్సీ కోచింగ్ సెంటర్ లో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కోడలు నవీన్ సతీమణి జ్యోతుల లక్ష్మీదేవి, వారి తనయుడు అనీష్ నెహ్రూ చేతుల మీదుగా తెలుగు మెథడాలజీ , సోషల్ మెటీరియల్ అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ అందరి భవిష్యత్తు కోసం ఫౌండేషన్ ద్వారా మేము చేస్తున్న ఈ కార్యక్రమంలో మీ అందరూ టీచర్లుగా ఉద్యోగాలు పొంది జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కి మంచి పేరు తీసుకురావాలని అన్నారు 22 రోజులుగా టెట్, డీఎస్సీ ఉచిత కోచింగ్ జరుగుతుందని 560 మంది ఈ కోచింగ్ సెంటర్ లో అడ్మిషన్ పొందగా ప్రతిరోజు 400 మందికి తప్పకుండా కోచింగ్ తీసుకుంటున్నారని మీ కుటుంబాలను పోషించేందుకు నూటికి నూరు శాతం టీచర్స్ గా ఉద్యోగం సాధించాలని దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమం తీసుకున్నానని వీరందరూ టీచర్స్ గా ఉద్యోగాలు సాధించి జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని విద్యార్థిలందరిని ఉద్దేశించి లక్ష్మీదేవి, అనీష్ నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, ప్రిన్సిపాల్ నీలం చక్రధర్,, గద్దె మారుతి, సిహెచ్. ఉదయ భాస్కర్ చౌదరి, సురేష్, బాలాజీ, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఉలవలు పంపిణీ



నార్పల ఆగస్టు 26 జనం రిపోర్టర్ : మండలంలోని రైతులు ప్రత్యామ్నాయ విత్తనాలు కావాల్సిన వారు సమీప రైతు భరోసా కేంద్రాల్లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి చిన్న వీరస్వామి తెలిపారు.80 శాతం రాయితీతో ఉలవ విత్తనాలను రైతులకు అందించడం జరుగుతుందన్నారు. రైతులు పట్టా పాసు పుస్తకం, ఆధార్ కార్డు తీసుకొని సమీప రైతు భరోసా కేంద్రాలకు వెళ్లాలని మండల ఏవో చిన్న వీరస్వామి తెలిపారు.

## సిఐ, ఎస్సై లను కలిసిన సిపిఐ నాయకులు



నార్పల ఆగస్టు 26 జనం రిపోర్టర్ : బదిలీపై కొత్తగా వచ్చిన సిఐ కౌలుట్లయ్య, ఎస్సై సాగర్ లను స్థానిక సిపిఐ, రైతు సంఘం, ఏఐఎస్ఎఫ్ నాయకులు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. బదిలీల్లో భాగంగా తమ మండలానికి విధులు నిర్వహణ కోసం రావడం హర్షదాయకమని సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి రమేష్, సిపిఐ సీనియర్ నాయకులు సుధాకర, నాగరాజు, రైతు సంఘం నాయకులు పెద్ద పెద్దయ్య, నారాయణస్వామి, ఏఐఎస్ఎఫ్ నాయకులు నవీన్, రామాంజి, జయ, సాయి, షేక్షా వలి తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో పోలీసులు వేగంగా దర్యాప్తు





నార్పల, ఆగస్టు 26 జనం రిపోర్టర్ : ఆరు తులాలు బంగారు లక్ష 80 వేలు చోరీ. మనస్సాక్షి, నార్పల మండల కేంద్రమైన నార్పలలోని ఉద్ది భావిచేను కాలనీలో ఆదివారం రాత్రి గుర్తుతెలియని దొంగలు ఒక ఇంట్లో చొరబడి చోరికి పాల్పడ్డారు.వివరాల్లోకి వెళితే కాలనీకు చెందిన పులసలనూతల రాముడు కుటుంబ సమేతంగా ఇంటికి తాళాలు వేసి శుభకార్యానికి వెళ్లారు.అయితే ఇదే అదునుగా భావించిన గుర్తుతెలియని దుండగులు ఇంటి తలుపులు, బీరువా తలుపులు రాడ్లతో తొలగించి బీరువాలో ఉన్న 1,80,000 నగదు, ఆరు తులాల బంగారు చోరీ చేశారు. శుభకార్యానికి వెళ్ళిన కుటుంబీకులు ఇంటికి తిరిగి వచ్చి చూడగా చోరీ జరిగినట్లు తెలుసుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈఘటనపై సీఐ కౌలుకుంట్లయ్య,ఎస్ఐ సాగర్ సంఘటనకు స్థలానికి వెళ్లి క్లూస్ టీమ్ ను రప్పించి వేలిముద్ర సేకరణ చేయడంతో పాటు డాగ్ స్క్వాడ్ ను పిలిపించారు .. అయితే డాగ్ స్క్వాడ్ దిగు మరి రోడ్డు పరిసర ప్రాంతాలన్నీ తిరిగింది. ఈఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## హసన్‌పర్తి సిఐని కలసి శుభాకాంక్షలు తెలిపిన బీజేపి నాయకులు



హసన్ పర్తి మండలం ఆగస్టు 26 జనం రిపోర్టర్ : హసన్‌పర్తి:పోలీస్ స్టేషన్ కి నూతనంగా విచ్చేసిన ఆఫీసర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సీఐ వి.చేరాలుని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్ మర్యాదపూర్వకంగా పార్టీ శ్రేణులతో కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపెల్లి కుమారస్వామి, ఎంపిటీసి, పిట్టల కుమారస్వామి,రైల్వే బోర్డ్ మెంబర్స్ మేకల హరిశంకర్,దాసరి రాజు,హనుమకొండ జిల్లా యువమోర్చ ప్రదాన కార్యదర్శి తాళ్లశ్యాంసుందర్,ఓబిసి మోర్చ హనుమకొండ జిల్లా అధికార ప్రతినిది పెద్దమ్మ నాగరాజు,హనుమకొండ జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు పర్లపెల్లి రాజుకుమార్,డివిజన్ ప్రదాన కార్యదర్శి మట్టేడ సుమన్,కార్యదర్శి ఇమ్మడి కరుణాకర్,యువమోర్చ డివిజన్ అధ్యక్షుడు కుంభార్కర్ సాయి కిరన్,నాయకులు చకిలం రాజేశ్వరరావు, పెద్దమ్మ శ్రీనివాస్,యువమోర్చ నాయకులు దాది మధుసుదన్,తాళ్ల వసంత్,గురుమూర్తి శివకళ్లాణ్,నంద రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## త్యాగమూర్తి దీన జనోర్ధిని మదర్ థెరిస్సా జయంతి వేడుక



ఏలేశ్వరం, ఆగస్టు 26 జనం రిపోర్టర్ : అనారోగ్య బాధితులకు చేయూత అందించుటకు,దీన జనోర్ధన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన త్యాగమూర్తి మదర్ థెరిస్సా అని లైన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అనసూరి నాగేశ్వరరావు అన్నారు. మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు గల మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.తదుపరి హాస్పిటల్లో రోగులకు పాలు,పండ్లు రొట్టెలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ పూర రాజబాబు, సభ్యులు తుండూరు రాము,అలమండ దుర్గాప్రసాద్,జ్యోతుల శ్రీనివాస్ కప్పల నాగభూషణం,తాళ్లూరి గొల్లజీరావు,అప్పన్న బాబు హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శైలజ,ఇతర వైద్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కొవ్వలి నాయుడు జన్మదిన వేడుకలు.



మొగల్తూరు,ఆగస్టు 26 జనం రిపోర్టర్ : తెలుగుదేశం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు జన్మ దిన వేడుకలు మొగల్తూరులో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొగల్తూరు గాంధీబొమ్మల సెంటర్లో టీడీపీ సీనియర్ నాయకుడు బొల్లా చంటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి కొవ్వలి నాయుడుకు తినిపించారు. ఈసందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామ్మోహన్ నాయుడు నియోజకవర్గ ప్రజలకు మరిన్ని సే వా కార్యక్రమాలు చేయాలని రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అదిరోహించాలని ఇందుకు భగవం తుడు ఆయనకు ఆయురారోగ్యాలు చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కత్తిమండ మ త్యాలరావు, పాలా రాంబాబు, దొల్లా రత్నంరాజు, ముక్కు పుల్లయ్య నాయుడు, దేశంశెట్టి శ్రీను, మెండి రాజేష్, గురుజు శ్రీను, కుక్కల వాసు, బర్రి ఏడుకొండలు, మన్నె శ్రీను, కొల్లాటి భోగరాజు, లక్కు బాలాజీ, గుడాల చింతన్న, పీతాని శేఖర్, చెల్లుబోయిన పెద్దిరాజు, కొత్తపల్లి నాగరాజు, లక్కు బాబి, వెలిది పుల్లా రావు, కొప్పర్తి శ్రీను, పులపర్తి శ్రీను, దూసనపూడి కోటి, సత్యనారాయణ, దొంగ స్వామి, మైలా బత్తుల రాంబాబు, వర్మ, సిఎంఆర్, దాసరి కృష్ణాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణం కోసం దాతల ఆర్థిక సాయం



జూలపల్లి, ఆగస్టు 26 జనం రిపోర్టర్ : జూలపల్లి మండలంలోని, కాచాపూర్ గ్రామంలో కోదండ రామాంజనేయ స్వామి ఆలయానికి మాధవి లత -శైలేందర్ రెడ్డి ,దేవేంద్ర - రాజేశ్వర్ రెడ్డి ప్రహరీ గోడ నిర్మాణం కోసం 2,00,000/-ని రూపాయలను మరియు కీ.శ దారబోయిన శశికళ -లింగయ్య యాదవ్ జ్ఞాపకార్థం వారి కుమారులు జూలపల్లి మాజీ సర్పంచ్ దారబోయిన నర్సింహ యాదవ్ - సుభాషిణి ,మధుకర్ యాదవ్ శిరీష గ్రానైట్ రాయి కోసం 1,28,016/-రూపాయలు మరియు మరుపాక కుమార్ శ్రీలత 30,116/- రూపాయలు మరియు తిగుళ్ళ అజయ్ సంకీర్తన 50,016/- రూపాయలు ,పద్మ నరేందర్ 20116/-, నేరేడు కొమ్ము హరి 15126/- , మరియు బట్టు నిర్మల రాజయ్య 10116/- మరియు బ్రాహ్మణపల్లి లక్ష్మి కిరణ్ చారి గుడి గేట్లు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గందు సంజీవ్ గారు, తాజా మాజీ సర్పంచ్ బంటు ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ కసార్ల రాజు కుమార్, మాజీ ఉప సర్పంచ్ బైరెడ్డి మధుకర్, కొమ్మ పోచాలు, బండి స్వామి, కళ్లెం మనోహర్ రెడ్డి మరియు హనుమాన్ భక్తులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సిపి శ్రీనివాస్ ను కలిసిన తార ఆర్ట్స్ అకాడమీ సభ్యులు....

### కృతజ్ఞతలు తెలిపి, జ్ఞాపిక అందజేత...



రామగుండం ఆగస్టు 26 జనం రిపోర్టర్ : రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ను తార ఆర్ట్స్ అకాడమీ సభ్యులు సోమవారం కమీషనరేట్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఎన్టిపిసి టిటిఎస్ లోని ఈడీసీలో తాము నిర్వహించిన జాతీయస్థాయి కళోత్సవాలు, 'నల్లవజ్రం' పురస్కార ప్రదానోత్సవానికి సహకరించినందుకు గాను కృతజ్ఞతలు తెలిపారు. శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. తమ సంస్థ ఆధ్వర్యంలో అక్టోబర్ లో లక్షద్వీప్ లో నిర్వహించబోయే 'భారత్ నృత్యోత్సవ్' కు అతిథిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సంకె రాజేష్, కళోత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు మేకల శ్రీధర్ యాదవ్, కే.స్వామి, మేజిక్ రాజా, చంద్రపాల్, గోలివాడ ప్రసన్న కుమార్, ఏ.ఆర్ ఎసిపి సి.ప్రతాప్, సిఐ ఎస్.మల్లేశం ఉన్నారు. అలాగే అనివార్య కారణాలతో కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన అవార్డు గ్రహీతలు మాదాసి రామ్మూర్తి, బల్మూరి అమరేందర్ రావు, చంద్రపాల్, జే.సత్యనారాయణ, , చిలుముల శంకర్, ఇంజం సాంబశివరావుకు 'నల్లవజ్రం' పురస్కారాలను అందజేశారు.

## యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే సింగరేణి లో ప్రమాదాలు జరుగుతున్నాయి....

-బొగ్గు ఉత్పత్తి ముఖ్యం కాదు కార్మికుల రక్షణ ముఖ్యం....

-రక్షణ కు ప్రాధాన్యత ఇచ్చి బొగ్గు ఉత్పత్తి చేయాలి....

- యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ...




రామగుండం ఆగస్టు 26 జనం రిపోర్టర్ : సింగరేణి లో యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే గనుల్లో, ఓపెన్ కాస్ట్ లలో ప్రమాదాలు జరుగుతున్నాయని, యాజమాన్యం రక్షణ కు ప్రాధాన్యత ఇవ్వకుండా బొగ్గు ఉత్పత్తికి ప్రాముఖ్యత ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగి కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఆరోపించారు. సోమవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ కు వచ్చిన సందర్భంగా ఆయన ఎలక్ట్రానిక్ మీడియాతో మాట్లాడుతూ .సింగరేణి లో బొగ్గు ఉత్పత్తి కోసం గతంలో కోల్ పిల్లర్ల వ్యవస్థ ఉండేదని దాని వల్ల కార్మికులు అధిక ప్రమాదాలకు గురవుతున్నారని వాటిని నివారించేందుకు యాజమాన్యం ఎస్ డి.ఎల్, ఎల్.హెచ్.డి యంత్రాలు ప్రవేశ పెట్టిందని, ఐనప్పటికీ నీ దీని వల్ల కూడా ప్రమాదాలు జరిగి కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన పేర్కొన్నారు. యాజమాన్యం రక్షణ చర్యలు చేపట్టకుండా బొగ్గు ఉత్పత్తి చేయడం వల్ల కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన ఆరోపించారు. ఇది ముమ్మాటికీ యాజమాన్యం అధికారుల, నిర్లక్ష్యమేనని ఆయన ఆరోపించారు. రక్షణ తో కూడిన బొగ్గు ఉత్పత్తి చేసి , కార్మికుల ప్రాణాలు కాపాడాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

## అమరచింతలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



అమరచింత వనపర్తి జిల్లా ఆగస్టు 26 జనం రిపోర్టర్ : శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వనపర్తి జిల్లా అమరచింత మండలంలో సోమవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. మండలంలోని అమరచింత కొంకనివానిపల్లి గ్రామాలలో సాయంత్రం కురువ యాదవులు ఉట్ల పండుగను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం కురుమ యాదవులు స్థానిక శ్రీకృష్ణ దేవాలయం నుండి ఆంజనేయ స్వామి దేవాలయం వరకు భారీగా ఊరేగింపు జరిపారు. ఆంజనేయ స్వామి దేవాలయంలో పుర చైర్పర్సన్ మంగమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించి ఉట్ల పండుగను ప్రారంభించారు. కొంకన్వాని పల్లి గ్రామంలో యువకులు ఉత్సాహంగా ఈ పండుగలో పాల్గొన్నారు. ఉట్ల పండుగను తిలగించేందుకు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు జి రాములు పోసిరి గారి విష్ణు రాజు కొంకనివానిపల్లి కురుమయ్య గారి నాగరాజు తోపాటు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా జగన్నాధుని జన్మదిన వేడుక

## 50 సంవత్సరాల చరిత్ర కలిగిన కృష్ణలయం వద్ద జన్మదిన వేడుక నిర్వహించారు



ఏలేశ్వరం,ఆగస్టు 26 జనం రిపోర్టర్ : ఏలేశ్వరం, స్థానిక కృష్ణాలయం లో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా జగన్నాధుని జన్మదిన వేడుకలను కమిటీ పెద్దలు ఘనంగా నిర్వహిం చారు. 15వ వార్డులో 50 సంవత్సరాలు చరిత్ర కలిగిన కృష్ణాలయం వద్ద సోమవారం కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా, మాధవునికి ప్రత్యేక పూజలు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి భగవద్గీతను బోధించిన శ్రీకృష్ణ పరమాత్ముని జన్మదిన వేడుకలను మండలంలో ఎక్కడా లేనివిధంగా ఈ ఆలయ వద్ద నిర్వహించినట్లు వారు తెలిపారు. భగవద్గీత ద్వారా మానవుడు ఎలా జీవించాలి, అలాగే ఎలా జీవించకూడదు అనే తత్వాన్ని ఆ జగన్నాథుడు లోకానికి తెలియజేశాడు అని అన్నారు. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ పెద్దలు, గొలగాని లోవరాజు, భోగ రమణ, నంబారు భాను, గొలగాని రమణ, మురుకుర్తి నాగేశ్వరరావు, వైభోగుల వీరబాబు, దేవర కృష్ణ, సిరియాల శ్రీను, ఎస్.కె రాజా, నోమ్స్ రాజేష్, మజ్జి పండు, గొల్ల గాని పూర్ణచంద్ర ప్రసాద్, కోరాడ సత్తిబాబు, మజ్జి ప్రకాశం, గజ్జి సత్తిబాబు, గజ్జి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మట్టి తవ్వకాలు నిలిపివేసిన అధికారులు.



మొగల్తూరు,ఆగస్టు 26 జనం రిపోర్టర్ : మండలంలోని కొత్తోట గ్రామంలో అనదికారికంగా తవ్వుతున్న మట్టి తవ్వకాలను రెవెన్యూ అధికా రులు సోమవారం నిలుపుదల చేశారు. గ్రామస్థుల నుండి మట్టి అక్రమ రవాణాతో కలుగుతున్న ఇబ్బం దులపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు వచ్చింది. దీంతో తహశీల్దార్ విద్యాపతి ఆదేశాలతో గ్రామంలో మట్టి తవ్వకాలను నిలుపుదల చేశామని, అధికారులు ఆదేశాలు లేక్కచేయకుండా ప్రొక్లెయిన్, ట్రాక్టర్లను సీజ్ చేస్తామని ఆగ్రామ విఆర్వో శ్యామ్యూల్ రాజు,మహాలక్ష్మి హెచ్చరించారు.

# పైడిపల్లిలో ఉచిత ఆరోగ్య శిబిరం




హసన్ పర్తి మండలం ఆగస్టు 26 జనం రిపోర్టర్ : గ్రేటర్ వరంగల్ పరిధి మూడవ డివిజన్లో పైడిపల్లిలో క్రైస్తవ హక్కుల రక్షణ సమితి ఆధ్వర్యంలో. ది లెజెండ్ మదర్ థెరిస్సా114వ జయంతి సందర్భంగా రచ్చబండ సెంటర్ పైడిపల్లి మూడవ డివిజన్ నందు వ్యవస్థాపక అధ్యక్షులు. బిషప్ డా" జన్ను యిర్మీయా. ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం వరంగల్ జిల్లా కలెక్టర్ సహకారంతో వరంగల్ జిల్లా. డి ఎం.హెచ్.ఓ. డాక్టర్ వెంకట రమణ.ప్రభుత్వ డాక్టర్స్ బృందం.చక్రవర్తి హస్పటల్ డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి వారి బృందం. సహకారంతో. ఫ్రీ మెడికల్ క్యాంపును విజయవంతముగా ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. దైవజనులు బ్రదర్ పట్టి పురుషోత్తం, దైవజనురాలు ఉమా, పార్టీ .దైవజనులు రాజా రంజిత్కుమార్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ.రేవ. కె.అశోక్ పాల్,ఫాదర్ జెరో మ్, మూడవ డివిజన్ కార్పొరేటర్ జన్ను శోభారాణి అనిల్ కుమార్, ఎంఎస్పి రాష్ట్ర కార్యదర్శి పుట్ట రవిమాదిగ,జన్ను ప్రసన్న, జన్ను సుధాకర్,కాంగ్రెస్.కె పీటర్,ఇసంపెల్లి సుదర్శన్. కె విజయ్ చందర్,జన్ను జో షీ, బోయాజ్,ఆర్.ప్రసంగి ఏసు పాదం,విక్టరీవా యెహోషువ. గాస్పల్ డైరెక్టర్ జన్ను సదానందం, తదితరులుపాల్గొన్నారు దాదాపు 500 మందికి పైగా రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగినది ఈ ఉచిత ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి నిర్వాహకులు బిషప్ ఇర్మియ అభినందనలు తెలిపినారు.

# జిల్లాలో జోరుగా కల్తీ కల్లు.. దందా.. అవస్థకు గురవుతున్న జనం..!!



వికారాబాద్ జిల్లా ఆగస్టు 26 జనం రిపోర్టర్ : గత వారం రోజులుగా వికారాబాద్ జిల్లా కేంద్రానికి అత్యంత సమీపంలో ఉన్న వికారాబాద్ మండలం, ఇరంపల్లి గ్రామం ప్రజలు కల్తీ కల్లు బారినబడి ఆసుపత్రి పలవుతున్నారు. సర్కారు ఆసుపత్రిలో మే రుగైన వైద్యం దొరకక, ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స చేయించుకునే స్తోమత లేక బాధితులు అనేక ఇబ్బందులు పడుతున్న వారి బాధలు పట్టించుకునే వారు కరువయ్యారు అనే విమర్శలు తినిపిస్తున్నాయి. దిరంపల్లి గ్రామంలో ఇప్పటికే 50 మందికి బాధితులు వాంతులు, మోషన్స్ తో అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలు అవ్వగా ఒకరు మృతి చెందారు. మరో నలుగురు కిడ్నీ సమస్యతో బాధపడుతుండగా, ప్రశాంత్ అనే యువకుడికి కిడ్నీలు పే లవడంతో డయాలసిస్ అందిస్తున్నారు. దీనికి ప్రధాన కారణం కల్తీ కల్లు అని గ్రామస్తులు చెబుతుంటే, ఎక్సైజ్ అధికారులు మాత్రం ఇవి కల్తీ కళ్ళు లక్షణాలు కావని, త్రాగునీరు కల్తీ అయ్యి ఉండవచ్చు అని జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ విజయ్ భాస్కర్ గౌడ్ ఓహొా జానితంగా జోష్యం చెప్తున్నారు. ఒకపక్క ఆర్డబ్ల్యూఎస్ అధికారులు వాటర్ టెస్ట్ చేసి త్రాగునీటిలో ఎలాంటి కలుషితం జరగలేదని జిల్లా కలెక్టర్ కు రిపోర్టు ఇచ్చినా కూడా, చనిపోయిన వ్యక్తి పోస్టుమార్టం రాకుండానే కనీసం ల్యాబ్ కు పంపిన కల్లు శాంపిల్ రాకుండా ఎక్సైజ్ సూపర్డెంట్ విజయ్ కుమార్ గౌడ్ మీడియా ముందు ఇలాంటి తప్పుడు వాక్యాలు చేయడం ఏంటని గ్రామస్తులపై మండిపడుతున్నారు..

### పిరంపల్లి వ్యవహారంను లైట్ గా తీసుకుంటున్న అధికారులు?

జిల్లాలో అనుమతి లేని కల్లు దుకాణాలు ఎక్కువ మొత్తంలో వస్తున్నా మామూళ్లకు అలవాటు పడ్డ అబ్కారి అధికారులు గూడ నిద్రలో ఉన్నారని ఆరోపణలు వస్తున్నాయి, జిల్లాలో అధికారికంగా కేవలం 341 కల్లు దుకాణాలకు మాత్రమే అనుమతులుంటే, అంతకుమించి అనుమతులు లేని కల్లు దుకాణాలు నడుస్తున్నాయి.జిల్లాలో మొత్తం565 గ్రామం పంచాయతీలు, నాలుగు పట్టణాలు ఉండగా, ప్రతి గ్రామంలో ఒకటి లేదా రెండు కళ్లు దుకాణాలు ఉండగా, పట్టణాలలో అయితే దాదాపు 5 నుండి 10 కల్లు దుకాణాలు నడుస్తున్నాయి. ఇందులో సగానికి పైన అనుమతులు లేని దుకాణాలు ఉన్నాయని ఎక్సైజ్ అధికారులు ఎటువైపు కన్నెత్తి చూడటం లేదు. అనుమతి లేని కల్లు దుకాణమే పిరంపల్లి గ్రామంలో గత 8 ఏళ్ల కంటే ముందు నుండి నడుస్తుంది. ఈ దుకాణానికి వచ్చే కల్లు డిపో నుంచి కాకుండా వికారాబాద్ పట్టణం లో ఒక వ్యక్తి అక్రమంగా తయారుచేసి ఇక్కడికి పంపుతాడని తెలుస్తుంది. వీరి దగ్గర స్థానిక ఎక్సైజ్ అధికారులు ప్రతి నెల మామూల్లు తీసుకుంటారని ఆరోపణాలు ఉన్నాయి. దీని కారణంగానే బాధ్యులను శిక్ష నుండి తప్పించేలా, తాము శిక్ష నుండి తప్పించుకునేలా ఎక్సైజ్ అధికారులు తమకు ఇష్టం వచ్చినట్లుగా ఇది కల్తీ కల్లు కాదని నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారని విమర్శలు తినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి కల్తీ కల్లును నియంత్రించే చర్యలు తీసుకోవాలని కల్తీ కల్లు బాధితులు, వారి కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించిన వేగేశన నరేంద్ర వర్మ రాజు వెంటనే



బాపట్ల ఆగస్టు 26 జనం రిపోర్టర్ : బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామం లంక కాలవ కట్టమీద ఉన్న తొమ్మిది ఎస్టీ గృహాలు కరెంటు షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధంకాగా ఈ విషయం తెలుసుకున్న బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించి ప్రభుత్వం ద్వారా వారికి తగిన న్యాయం చేస్తానని హామి ఇచ్చి తన వేగేశన ఫౌండేషన్ ద్వారా బాధితులకు వెంటనే ప్రతి కుటుంబానికి 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ రవీందర్ ,కర్లపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతి రావు , జడ్పిటీసి పిట్ల వేణుగోపాల్ రెడ్డి ,పిట్ల వసంత రెడ్డి,రెడ్ క్రాస్ సిబ్బంది మరియు తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా నిర్వహించిన శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



రాజవొమ్మంగి, ఆగస్టు 26 జనం రిపోర్టర్ : శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక శివాలయం రోడ్డు సమీపాన కొలువై ఉన్న శ్రీ కృష్ణుడు ఆలయం కృష్ణాష్టమి వేడుకలు కొప్పు సూరిబాబు అధ్యక్షతన యాదవ్ సంఘం సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు వేకువజామున నుంచి శ్రీ కృష్ణుడు దర్శనార్థం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు శంకరం పంతులు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయానికి రోడ్డు పొడవునా విద్యుత్ కాంతులతో లైటింగ్ ఏర్పాటు చేశారు ఆలయం వద్ద కమిటీ సభ్యులు శ్రీకృష్ణుడు దర్శనార్థం భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు దాతల సహాయ సహకారాలతో శాశ్వత పరిష్కారార్థం ఆలయం ఎదుట రేకు షేడ్ నిర్మించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు కె సూరిబాబు తెలియజేశారు ఉదయం 11 నుండి భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు సాయంత్రం ఉట్టుకొట్టే కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు అనంతరం ఆలయ ప్రాంగణంలో కీర్తనలు భజనలు చేశారు ఈ కార్యక్రమాల్లో ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు,కె సూరిబాబు,చప్పా రాజు బాబు,అడ్లబోయిన తాతారావు,చప్పా లక్ష్మణరావు,అడ్లబోయిన నూకరాజు,ఈగల జానీ,చప్పా బాలరాజు,ఈగల శ్రీధర్,బివిఎస్ఎన్ గుప్తా,గండేపల్లి రాంబాబు,చెక్కా లోవరాజు,అద్దేపల్లి శివ,జెట్టి మధు శేఖర్,మరిచర్ల శ్రీనివాస్ స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వైభవంగా శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణ కల్యాణం

## -కళ్యాణానికి హాజరైన ప్రముఖులు

## -కన్నుల పండుగగా స్వామి వారి కళ్యాణం



నందలూరు, ఆగస్టు 26 జనం రిపోర్టర్ : మండలం లోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయితీ అరవపల్లి లోని శ్రీ కృష్ణ మందిర ఆవరణంలో అశేష భక్తుల గోవింద నామ స్మరణల మధ్య సోమవారం శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణ కల్యాణం కన్నుల పండుగగా జరిగింది. వేద పండితులు బండత్మకూరు శివ కుమార్ శర్మ, సరసా రవి కుమార్, సునీల్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కల్యాణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఓం శాంతి నగర్ లో బ్రహ్మ కుమారీలు ఏర్పాటుచేసిన శ్రీకృష్ణుని విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. కళ్యాణ ఉభయ దారులుగా కీర్తిశేషులు భారతాల సుబ్బరాయుడు, అన్నమ్మల కుమారుడు భారతాల శివ యాదవ్, లక్ష్మీదేవి దంపతులు ఉభయ దారులుగా వ్యవహరించారు. ఈ కల్యాణంలో చిన్నారులను తల్లి దండ్రులు చిన్ని కృషుని వేషధారణ చేసి కళ్యాణ వేదిక దగ్గరికి తీసుకు వచ్చారు. తాటి సుబ్బరాయుడు, లక్ష్మీదేవి ల ఆధ్వర్యంలో ఉదయం గోపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఉప్పు శెట్టి సుధీర్ కుమార్, ఉప్పుశెట్టి పృధ్వీరాజ్, గండికోట కృష్ణ కుమార్ మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు.



### కళ్యాణానికి హాజరైన ప్రముఖులు:



ఈ కళ్యాణ మహోత్సవానికి రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షులు జగన్మోహన్ రాజు, రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి బాలసుబ్రమణ్యం, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి, బిజెపి రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు సాయి లోకేష్, మాజీ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, గీతాంజలి విద్యాసంస్థల అధ్యక్షులు సంభావు వెంకట రమణ, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు తరిగోపుల లక్ష్మీనారాయణ, రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ఎద్దుల విజయసాగర్, గొబ్బిళ్ళ త్రినాథ్ తదితరులు హాజరయ్యారు. అనంతరం సాయంత్రం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణుల ను భారీ డప్పు వాయిద్యాలతో విచిత్ర వేషధారణలతో భారీ జన సందోహం మధ్య ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కుద్ర మణి యాదవ్, జివి రమణ, గొబ్బిళ్ళ సుబ్బరాయుడు, హిమగిరినాథ్ యాదవ్, సునీల్ రెడ్డి, గురు ప్రసాద్, భారతాల శ్రీధర్ యాదవ్, హెచ్ డి ప్రసాద్, పెద్ద ఎత్తున మహిళా భక్తులు పాల్గొన్నారు.

# 3,11,000/- వేల ధర పలికిన కళ్యాణ లడ్డు

నందలూరు, ఆగస్టు 26 జనం రిపోర్టర్ : నాగిరెడ్డి పల్లె మేజర్ గ్రామపంచాయతీ అరవపల్లెలోని శ్రీకృష్ణ గీతా మందిరం నందు సోమవారం ఉదయం జరిగిన శ్రీకృష్ణుని కళ్యాణం వద్ద నిర్వహించిన లడ్డు వేలం పాటలో 3,11,000/- వేల రూపాయల అత్యధిక ధర పలికింది. ఈ లడ్డూను నీలిపల్లి గ్రామానికి చెందిన ఉప్పుశెట్టి విజయమ్మ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర పార్లమెంటు అధ్యక్షులు సాయి లోకేష్, నిర్వాహకులు పాల్గొన్నారు.

# కాట్నపెల్లి లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

## తాజా మాజీ ఎంపిటిసి కట్టెకోల తార-లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహణ



చొప్పదండి,ఆగస్టు 26 జనం రిపోర్టర్ : మండలంలోని కాట్నపెల్లి గ్రామంలో సోమవారం రోజున శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. కృష్ణుడి పుట్టినరోజు సందర్భంగా మాజీ ఎంపిటిసి కట్టెకోల తార లక్ష్మణ్ ఆధ్వర్యంలో గ్రామంలోని పిల్లలు యువకు లందరితో ఉట్ల పండుగ కార్యక్రమాన్ని స్వీట్స్ పంపిణీ చేసి పటాకులు పేలుస్తూ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

## రాజంపేట డిఎస్పి సుధాకర్



నందలూరు, ఆగస్టు 26 జనం రిపోర్టర్ : మండలంలో అసాంఘిక కార్యక్రమాలకు ఎవరు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని రాజంపేట డిఎస్పి సుధాకర్ హెచ్చరించారు. సోమవారం నందలూరు పోలీస్ స్టేషన్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని పలు రికార్డులను, రెండు గ్రేవ్ కేసుల ఫైళ్లను పరిశీలించి, ఒక గ్రేవ్ కేసులో ముద్దాయి అరెస్టు పెండింగ్ ఉన్నందున, ఒక వారంలోగా అరెస్టు చెయ్యమని ఎస్ ఐ వెంకటేశ్వర్లకు ఆదేశించారు. అలాగే కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, మండల పరిధిలో శాంతి భద్రతలు పరిరక్షించాలని, అసాంఘిక కార్యక్రమాలు అరికట్టాలని, రోడ్డు ప్రమాదాలు నివారించాలని, స్థానిక బస్టాండ్ కూడలిలో ట్రాఫిక్ ను నియంత్రించాలని, సిబ్బందికి తెలియజేశారు.

# నవభారత్ పామాయిల్ ఫ్యాక్టరీని సందర్శించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జంగారెడ్డిగూడెం ఆగస్టు 26 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం నవభారత్ పామాయిల్ ఫ్యాక్టరీని సందర్శించిన శాసనసభ్యులు చిర్రి బాలరాజు జంగారెడ్డిగూడెం లోని నవభారత్ . రిఫైనరీ సిస్టమ్ ను అదేవిధంగా ఆయిల్ తయారీ విధానాన్ని పరిశీలించారు...

# పులిమామిడి గ్రామంలో గోపాల గోపాల అలరించిన శ్రీకృష్ణ గొల్లభామలు

## నిఖిల్, నిహారిక ఆటపాటలతో ఉత్సాహంగా సంబరాలు..!!



వికారాబాద్ జిల్లా ఆగస్టు 26 జనం రిపోర్టర్ : నవాబుపేట మండల పరిధిలోని పులుమామిడి గ్రామంలో పులుసు మామిడి రవీందర్ మంజుల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో చిన్నారులను గోపాల గోపాల ఆటపాటలతో అలరించిన శ్రీకృష్ణ గొల్లభామల వేడుకలు వైభవంగా జరిగాయి. సోమవారం గోకుల అసిస్టెంట్ సందర్భంగా చిన్ని కృష్ణులతో పాటు గోపికలుగా సందడి చేశారు శ్రీకృష్ణ పరమాత్మునికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలు ప్రారంభించారు. శ్రీకృష్ణులు, గోపికల ఆటపాటలతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. శ్రీకృష్ణుడు కలియుగంలో అందరి ఆదర్శ ఇష్ట దైవంగా నిలిచారని అన్నారు. శ్రీ కృష్ణం.. వందే... అంగరంగ వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు.. వాడవాడలా గోకులస్టిని సంబరాలు ఇంటింటా సందడి చేసిన చిన్ని కృష్ణులు గోపికలు... చిలిపి కృష్ణులు.. గోపికలు తద్వారా వీరి తల్లిదండ్రులు మంజుల రవీందర్, నిఖిల్, నిహారికచిన్నారులకు వికారాబాద్ లోని అనంతగిరి దేవాలయంలో దైవ దర్శనాన్ని నిర్వహించి చిన్నారులను స్వాములవారు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో ఎన్ నాగలక్ష్మి, ఎన్ అశ్విని, ఎన్ కవిత, ఎన్ ప్రణవి తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ చోరీ కేసులో ఐదుగురు నిందితుల అరెస్ట్



జీలుగుమిల్లి ఆగస్టు 26 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి సర్కిల్ ఉన్న పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని వ్యవసాయ క్షేత్రాలలో కలిగిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల దొంగతనాలు బుట్టాయిగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో ది.05.02.2024 వ తేదీ నాడు రాబడిన సమాచారం మేరకు బుట్టాయిగూడెం పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 48/2024 అండర్ సెక్షన్ 379 ఐపీసీ కేసు నమోదు చేసిన దానిపై బుట్టాయిగూడెం ఎస్సై దుర్గ మహేశ్వరరావు కేసును దర్యాప్తును ప్రారంభించినారు. జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ యొక్క ఆదేశాలపై జీలుగుమిల్లి ఇన్స్పెక్టర్ బి. వెంకటేశ్వరరావు యొక్క ఆధ్వర్యంలో బుట్టాయిగూడెం ఎస్సై దుర్గా మహేశ్వర్ రావు యొక్క సిబ్బంది సదరు కేసులో అనుమానితులను గురించి దర్యాప్తు ప్రారంభించగా బుట్టాయిగూడెం మండలం మర్ల గూడెం గ్రామ శివారులో ముగ్గురు వ్యక్తులు మోటర్ సైకిల్ పై అనుమానస్పదంగా వెళుచుండగా వారిని ఆపి తనిఖీలు నిర్వహించగా వారి వద్ద ఒక ప్లాస్టిక్ సంచలో 10 కేజీలు కాపర్ వైరు మరియు విద్యుత్ ట్రాన్స్ఫారములను పగలగొట్టుటకు ఉపయోగించి పనిముట్లను కలిగి ఉన్నట్లు అంతట వారిని విచారించగా వారిని జీలుగుమిల్లి మండలం జీలుగుమిల్లి గ్రామంలో కాపురం ఉంటున్నట్లు వారు ఎక్కువగా వ్యసనాలకు లోనై ఈజీగా మనీ సంపాదించాలని దృక్పథంతో వ్యవసాయ క్షేత్రాలలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను పగలకొట్టి దానిలో ఉన్న కాపర్ వైర్లను అమ్ముకొని జలసాలు చేయడానికి అలవాటు పడినట్లుగా తెలియ చేసినారు సుమారు 40 కేసులలో విద్యుత్ వైర్ ను తొలగించి సదరు విద్యుత్ రాగి వైరును అశ్వరావుపేట లో గల తోట శ్రీనివాసరావు కి అమ్మినట్లు, తోట శ్రీనివాసరావు విజయవాడలో ఉన్న ఒక వ్యక్తి పదాతి సతీష్ అమ్మినట్లుగా తెలియచేసినారు.



### ముద్దాయి వివరాలు:-

గోపు కిరణ్ తండ్రి నాగేశ్వరరావు వయసు 25 సంవత్సరములు ఎస్సీ మాల జీలుగుమిల్లి అనువానిపై గతంలో 19 కేసులు నమోదు అయినట్లు తనిపై పీడియాక్ ను తెలంగాణ రాష్ట్రంలో నమోదు చేసి పది నెలలపాటు చర్లపల్లి జైలులో శిక్ష అనుభవించినట్లు . పోనుకుమాటి తులసిరావు తండ్రి సోమరాజు 38 సంవత్సరములు, ఎస్సీ మాల జీలుగుమిల్లి గోపాలపురం మరియు నల్లజర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు మూడు కేసుల నమోదు చేసినట్లు, షేక్ హుస్సేన్ తండ్రి మీరవల్లి 27 సంవత్సరములు ముస్లిం, జీలుగుమిల్లి . తోట శ్రీనివాసరావు తండ్రి పుల్లయ్య 53 సంవత్సరములు కాపు, అశ్వరావు పేట తెలంగాణ రాష్ట్రం ( రిసీవర్) . పదాతి సతీష్ కుమార్ తండ్రి నాగేశ్వరరావు వయసు 39 సంవత్సరాలు వైశ్య విజయవాడ ( రిసీవర్) అనువార్లు వద్ద నుండి సుమారు 400 కేజీల కాపర్ వైర్ ను స్వాధీనం చేసుకున్నట్లు దాని యొక్క విలువ సుమారు రెండు లక్షల 40 వేల ఖరీదు చేసే కాపర్ వైర్ ను ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి స్వాధీనం పరుచుకున్న జీలుగుమిల్లి ఇన్స్పెక్టర్ బి. వెంకటేశ్వరరావు ని బుట్టాయిగూడెం ఎస్సై దుర్గా మహేశ్వర్ రావు ని అభినందించిన జిల్లా ఎస్పీ ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వ్యవసాయ క్షేత్రాలలో గలిగినటువంటి ట్రాన్స్ఫర్ విద్యుత్ వైర్లను తొలగించడం వలన ప్రభుత్వానికి అపారమైన నష్టం కలుగుతుందని మరియు వ్యవసాయం చేసే వ్యవసాయదారులకు సుమారు రెండు మూడు నెలల పాటు వారికి కరెంటు లేక వారు వేసినటువంటి పైరులు పాడవుతున్న విషయంపై ప్రత్యేక దృష్టిని ఇటు పోలీసు వారు మరియు ప్రజలు కూడా జాగ్రత్తలు వహించాలని ఈ సందర్భంగా తెలియచేస్తున్నారు.

# ఎస్పీని కలిసిన దద్దాల నారాయణ




కనిగిరి ఆగస్టు 26 జనం రిపోర్టర్ : ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ను కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఎస్పీకి పుష్పగుచ్చం అందించి కృష్ణఅష్టమి పండుగను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈయన వెంట నాగిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలు రెడ్డి,చింతం శ్రీనివాసులు, మోరబోయిన మహేంద్ర,గోబిశెట్టి నాగరాజు తదితరులు ఉన్నారు

# మహిళలు, చిన్నారులపై వేధింపులు,

న్యూఢిల్లీ: వైద్య విద్యార్థినిపై హత్యాచార ఘటన నేపథ్యంలో మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే నిందితులను శిక్షించేందుకు కఠినమైన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసిన విషయం తెలిసిందే. తాజాగా సీఎం లేఖపై కేంద్రం ఘాటుగా స్పందించింది. ఈ మేరకు కేంద్ర మహిళా, శిశుసంక్షేమశాఖ మంత్రి అన్నపూర్ణ దేవి సీఎం మమతా బెనర్జీకి సోమవారం లేఖ రాశారు. మహిళలు, చిన్నారులపై వేధింపులు, అత్యాచారాలకు సంబంధించిన కేసులను విచారించేందుకు పశ్చిమబెంగాల్‌కు కేంద్ర ప్రభుత్వం 123 ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక కోర్టులను కేటాయించినప్పటికీ.. వీటిలో ఇప్పటికీ చాలా వరకు ప్రారంభించలేదని మండిపడ్డారు. మమత సర్కార్ మహిళల భద్రత విషయంలో వైఫల్యం చెందిందని,మహిళలు, చిన్నారులపై వివక్ష, హింసను నియంత్రించేందుకు తక్షణమే సమర్థమంతమైన చర్యలు తీసుకోవాలని విమర్శలు గుప్పించారు. 'కోల్‌కతాలో హత్యాచారానికి గురైన డాక్టర్ తల్లిదండ్రులకు నా సంతాపం. గత నెలలో దేశ వ్యాప్తంగా అమల్లోకి వచ్చిన భారతీయ న్యాయ సంహిత చట్టం ద్వారా కఠినమైన శిక్షలను అమలు చేస్తున్నాం. దీని ద్వారా మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాలను అడ్డుకుంటున్నాం. ఇక ఫాస్ట్ ట్రాక్ కోర్టుల విషయానికొస్తే.. ఈ కోర్టులను ఏర్పాటు చేసేందుకు 2019లో కేంద్రం పథకం ప్రారంభించింది.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే టార్గెట్‌గా 'హైడ్రా'

## కాంగ్రెస్ సర్కార్ రాజకీయ కుట్రలు: మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజం

హైదరాబాద్: ప్రజలు విష జ్వరాలతో బాధపడుతున్నా, రైతులు రుణమాఫీ కోసం ధర్నాలు చేస్తున్నా పట్టిరుకోని రాష్ట్ర ప్రభుత్వం.. డైవర్షన్ పాలిటిక్స్‌తో మైండ్‌గేమ్ ఆడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే ప్రభుత్వం 'హైడ్రా'పేరుతో డ్రామా నడుపుతోందని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే టార్గెట్‌గా రాజకీయ కుట్రలకు తెరలేపిందని విమర్శించారు. డెంగీ, మలేరియా, చికున్‌గున్యాతో ప్రజలు చనిపోతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఇబ్బంది పెట్టేలా రాజకీయం నడుపుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ కండువా కప్పుకోకపోతే ఇబ్బంది పెడతాం.. అన్నట్లుగా రేవంత్ తీరు ఉందని మండిపడ్డారు. పటాన్‌చెరు ఎమ్మెల్యేపై అక్రమ మైనింగ్ కేసులు పెట్టారని, రూ.300 కోట్ల ఫైన్ వేసి నానా ఇబ్బందులు పెట్టి కాంగ్రెస్ కండువా కప్పారని అన్నారు. కాంగ్రెస్ కండువా కప్పగానే మైనింగ్ కేసు అటకెక్కిందని, ఇప్పుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కూడా ఇబ్బందిపెట్టేలా అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పల్లాపై 6 కేసులు పెట్టారని, ఆయన భార్య, పిల్లలపై కూడా కేసులు పెట్టారని విమర్శించారు. అధికారం ఉందని రాత్రికి రాత్రే కూల్చడాలు సరికాదన్నారు. రాజకీయ కక్షలను విద్యాసంస్థలు, ఆసుపత్రులపై రుద్దవద్దని పేర్కొన్నారు. మంత్రులు రుణమాఫీపై కుంటిసాకులు చెపుతున్నారని, రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయమంటే స్పందించడం లేదని అన్నారు. రేవంత్ ప్రభుత్వం ఎనిమిది నెలల్లో రూ.65 వేల కోట్ల అప్పు చేసిందని, అంటే నెలకు రూ.8,125 కోట్ల చొప్పున వచ్చే ఐదేళ్లలో చేయబోయే అప్పు రూ.4.87 లక్షల కోట్లు అని లెక్కించారు. కాగా, బీఆర్ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాలలో రూ.4,26,000 కోట్ల అప్పు మాత్రమే చేసిందన్నారు.

# ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు: మంత్రి పొంగులేటి

## రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులతో మంత్రి పొంగులేటి




హైదరాబాద్: స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో అవినీతికి తావివ్వొద్దని, రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే ప్రజల నుంచి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా సేవలందించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా, ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లకుండా పనిచేయాలని చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ)లో రాష్ట్రంలోని రిజిస్ట్రేషన్ల శాఖ ఉన్నతాధికారులు, జిల్లా రిజిస్ట్రార్లు, సబ్ రిజిస్ట్రార్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

### త్వరలోనే బకాయిల విడుదల

ఇటీవల బదిలీలు జరిగిన విషయం గుర్తుచేస్తూ.. సబ్ రిజిస్ట్రార్ల నుంచి ఉన్నతస్థాయి వరకు అధికారులందరూ వీలైనంత త్వరగా కొత్త స్థానాల్లో సర్దుబాటు కావాలని పొంగులేటి చెప్పారు. బాగా పని చేసిన వారికి పదోన్నతులు కల్పిస్తామని, బదిలీల్లో ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు ఉద్యోగులు నిజాయితీ, అంకిత భావంతో పనిచేయాలని కోరారు. వచ్చే ఐదేళ్లలోగా రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలను నిర్మిస్తున్నామని, దశల వారీగా నిర్మాణాలు చేపట్టి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ప్రస్తుతమున్న భవనాలకు అద్దెలు, విద్యుత్, వాటర్ చార్జీలు, వాహనాల అద్దె లాంటి బకాయిలను త్వరలోనే విడుదల చేయిస్తానని హామీ ఇచ్చారు.

### ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేయండి

ఇతర రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ల విషయంలో అవలంబిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని మంత్రి సూచించారు. భూముల విలువల సవరణ ప్రక్రియ విషయంలో థర్డ్ పార్టీ నివేదిక వచ్చిన తర్వాత త్వరలోనే మరోసారి సమావేశం ఏర్పాటు చేస్తానని చెప్పారు. కాగా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ఐజీ బుద్ధ ప్రకాశ్‌జ్యోతి శాఖ పనితీరు గురించి మంత్రికి వివరించారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ వార్షిక నివేదికను మంత్రి పొంగులేటి విడుదల చేశారు. సమావేశంలో అదనపు ఐజీలు, డీఐజీలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన ఇంజనీరింగ్ కౌన్సెలింగ్

-మిగిలింది ఇక స్పాట్ అడ్మిషన్లే

-యాజమాన్య సీట్లకు త్వరలో ర్యాటిఫికేషన్

-చిన్న కాలేజీల్లోనే మిగిలిపోయిన సీట్లు

-నెలాఖరు నుంచి ఇంజనీరింగ్ క్లాసులు



హైదరాబాద్: ఇంజనీరింగ్ సీట్ల కేటాయింపు ప్రక్రియ దాదాపు పూర్తయింది. స్లైడింగ్‌లో బ్రాంచీలు మారిన విద్యార్థులు రిపోర్టు చేసే గడువు ఆదివారంతో ముగిసింది. ఈ దశలోనూ మిగిలిన 11,836 సీట్లకు ప్రతి కాలేజీ స్పాట్ అడ్మిషన్లు చేపడతాయి. యాజమాన్య కోటా కింద 30 శాతం సీట్లను కాలేజీలు నింపేశాయి. వాటిల్లో వాస్తవాలను పరిశీలించిన తర్వాత అధికారులు ర్యాటిఫై చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియకూ సన్నాహాలు మొదలయ్యాయి. ప్రతిరోజూ కొన్ని కాలేజీలు ర్యాటిఫై కోసం ఉన్నత విద్యా మండలికి వస్తాయి. మొత్తం మీద ఈ నెలాఖరు నుంచి అన్ని కాలేజీలు క్లాసులు మొదలు పెడతాయని అధికారులు చెబుతున్నారు.

### ప్రధాన కాలేజీల్లో 100 శాతం

కన్వీనర్ కోటా కింద 175 కాలేజీల్లో ఈ ఏడాది 86,943 ఇంజనీరింగ్ సీట్లు ఉన్నాయి. స్లైడింగ్ పూర్తయ్యాక 75,107 సీట్లను భర్తీ చేశారు. ఇంకా 11,836 సీట్లు మిగిలాయి. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, డేటాసైన్స్, సైబర్ సెక్యూరిటీ, ఏఐఎంఎల్ సహా పలు కంప్యూటర్ అనుబంధ కోర్సుల్లో 61,587 సీట్లు అందుబాటులో ఉండగా ఇప్పటివరకు 57,637 సీట్లు భర్తీ అయ్యాయి. ఇంకా 3,950 సీట్లు మిగిలాయి. అందులో సీఎస్ఈలో 1,305 సీట్లు, ఐటీలో 385, డేటా సైన్స్‌లో 712, ఏఐఎంఎల్‌లో 787 సీట్లు మిగిలాయి. అవన్నీ చిన్న కాలేజీల్లోనే ఉన్నాయి. హైదరాబాద్‌లోని టాప్ కాలేజీల్లో కంప్యూటర్ సీట్లన్నీ భర్తీ అయ్యాయి. స్పాట్ అడ్మిషన్లలోనూ మిగిలిన సీట్లకు డిమాండ్ ఉండదని అధికారులు చెబుతున్నారు.

### ఆ మూడు కోర్సులకు కనిపించని ఆదరణ

బీటెక్ సివిల్, మెకానికల్, ఈఈఈ కోర్సుల్లో ఈ ఏడాది దాదాపు 10 వేల సీట్లు తగ్గాయి. వాటి స్థానంలో సీఎస్‌సీ, ఇతర కంప్యూటర్ కోర్సులకు ప్రభుత్వం అనుమతివ్వలేదు. అయితే అందుబాటులో ఉన్న సీట్లలోనూ విద్యార్థులు పెద్దగా ఆసక్తి చూపించలేదు. ఎలక్ట్రానిక్స్ అండ్ కంప్యూటర్ ఇంజనీరింగ్‌లో 1,708 సీట్లు, ఈఈఈలో 2,162, సివిల్‌లో 1,442, మెకానికల్‌లో 1,803 సీట్లు మిగిలాయి. తొలి కౌన్సెలింగ్ నుంచి స్లైడింగ్ వరకు ఈ బ్రాంచీల్లో ఇదే ట్రెండ్ కనిపించింది. స్లైడింగ్ సమయంలో దాదాపు 5 వేల మందికి బ్రాంచీలు మారాయి. అందులో 3,500 మందికి కంప్యూటర్, అనుబంధ బ్రాంచీల్లో సీట్లు లభించాయి.

### యాజమాన్య కోటాపై నిఘా

యాజమాన్య కోటా కింద 30 శాతం సీట్లను కాలేజీలు భర్తీ చేస్తాయి. 15 శాతం జేఈఈ, ఈఏపీసెట్ ర్యాంకర్లకు కేటాయించి ఆ తర్వాత ఇంటర్ మార్కులను ప్రామాణికంగా తీసుకోవాలి. మిగిలిన 15 శాతం సీట్లను ప్రవాస భారతీయులు స్పాన్సర్ చేసిన వారికి ఇస్తారు. అయితే యాజమాన్య కోటా సీట్లలో కాలేజీలు ఇష్టారాజ్యంగా వ్యవహరించాయనే ఫిర్యాదులొచ్చాయి. ర్యాంకర్లను పట్టించుకోకుండా ఎక్కువ డబ్బు ఇచ్చిన వారికే సీట్లు కేటాయించినటు ఆరోపణలున్నాయి.

# భారీగా తగ్గిన బంగారం ధర



బంగారం ధర నేడు స్వల్పంగా తగ్గింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 300 రూపాయలు తగ్గింది. దీంతో బంగారం ధర మరోసారి 73 వేల రూపాయల దిగువకు చేరుకుంది. ప్రస్తుతం బంగారం తాజా ధరల విషయానికి వస్తే పసిడి ధర 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 72,700 రూపాయలుగా ఉంది. అదే సమయంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 66,670 రూపాయలుగా ఉంది.అంతర్జాతీయంగా చూసినట్లయితే బంగారం ధర ఒక ఔన్స్ 2550 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. గత నెల బంగారం ధరలు భారీగా తగ్గుముఖం పట్టాయి. దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దిగుమతి సుంకంపై పన్ను తగ్గించడంతో ఒకటే రోజు బంగారం ధర 4 వేల రూపాయలు తగ్గింది. కానీ బంగారం ధర అక్కడి నుంచి నెమ్మదిగా రికవరీ అవుతూ ప్రస్తుతం ఒక దశలో 73 వేల ఎగువ వరకు చేరింది. మరోవైపు శ్రావణమాసం కూడా ముగింపు కు వచ్చేసింది మరికొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉంది అయినాప్పటికీ వివాహాది శుభకార్యాలు ఉన్న నేపథ్యంలో బంగారం ఎక్కువగా కొనుగోలు చేసేందుకు జనం ఆసక్తి చూపిస్తున్నారు. అటు అంతర్జాతీయంగా గమనించినట్లయితే బంగారం ధరలు భారీగా పెరగడం వెనక అమెరికాలో నెలకొన్న ఆర్థిక మాంద్యం సూచనలు కూడా ప్రధానంగా చెబుతున్నారు. దీనికి తోడు సెప్టెంబర్ నెలలో అమెరికా ఫెడరల్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లను అరశాతం మేర రెండు దఫాలో తగ్గించే అవకాశం ఉందని వార్తలు కూడా గోల్డ్ సెంటిమెంటును పెంచుతున్నాయి. సాధారణంగా స్టాక్ మార్కెట్లు అదేవిధంగా ప్రపంచ మార్కెట్లో కుదేలు అయినప్పుడు బంగారంపై పెట్టుబడులు పెరుగుతూ ఉంటాయి. ఎందుకంటే బంగారం అత్యంత సురక్షితమైన పెట్టుబడి సాధనంగా ఇన్వెస్టర్లు పరిగణిస్తూ ఉంటారు అందుకే ఎలాంటి ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ బంగారం మాత్రం భారీగా పెరిగే అవకాశం ఉంటుంది. మీరు బంగారం ప్రస్తుతం వద్ద కొనుగోలు చేయాలా వద్దా అని ఆలోచిస్తున్నారా అయితే నిపుణులు మాత్రం బంగారం ధర తగ్గినప్పుడల్లా కొద్ది మొత్తం కొనుగోలు చేయాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. ఎందుకంటే భవిష్యత్తులో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే పసిడి ధరలు ప్రతి సంవత్సరం సరికొత్త రికార్డులను సృష్టిస్తూ ముందుకు వెళుతున్నాయి. ఈ నేపథ్యంలో బంగారం ధర తగ్గినప్పుడల్లా కొద్ది మొత్తం కొనుగోలు చేసినట్లయితే, మీరు భవిష్యత్తులో పెద్ద మొత్తంలో డబ్బు పెట్టుబడి పెట్టాల్సిన అవసరం లేదు. దీనికి తోడు బంగారం ధర భారీగా పెరుగుతున్న నేపథ్యంలో మీరు తక్కువ ధర వద్ద కొనుగోలు చేసినప్పుడు మంచి లాభం పొందే అవకాశం ఉంటుంది.

# 158 అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా

-18 ప్రాంతాలు.. 43.94 ఎకరాలు!

-వీఐపీలతో పాటు బడా రియల్టర్లకు చెందినవీ కూల్చివేత

-చెరువులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణే లక్ష్యంగా చర్యలు

-అదనపు సిబ్బంది, ప్రత్యేక ఠాణా వస్తే మరిన్ని ఫలితాలు!



హైదరాబాద్: రాజధాని హైదరాబాద్‌లో ఉన్న జలవనరులు, ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఏర్పాటైన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) ఇప్పటివరకు 18 ప్రాంతాల్లో మొత్తం 43.94 ఎకరాలు పరిరక్షించింది. వీటిలో ఎన్-కన్వెన్షన్ ఆక్రమించిన తమ్మిడికుంటతో పాటు ఇతర చెరువులు, ప్రభుత్వ భూములు, పార్కులు ఉన్నాయి. తొలుత జీహెచ్ఎంసీ ఆధీనంలోని డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్ అండ్ డిజాస్టర్స్ మేనేజ్‌మెంట్ (ఈవీడీఎం) ఈ కూల్చివేతలు ప్రారంభించింది. ఈ విభాగం డైరెక్టర్‌గా వచ్చిన సీనియర్ ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్ నేతృత్వంలోని బృందం ఈ ఏడాది జూన్ 27న ఫిల్మ్‌నగర్ కో-ఆపరేటివ్ సొసైటీలో తొలి ఆపరేషన్ చేపట్టింది. నార్నే గోకుల్ ఆక్రమించిన లోటస్ పాండ్‌లోని 0.16 ఎకరాలకు విముక్తి కల్పించడం తొలి ఆపరేషన్‌గా రికార్డుల్లోకి ఎక్కింది. ఆపై జులై 1, 4, 5, 14 తేదీల్లో మన్సూరాబాద్, ఎమ్మెల్యేస్ కాలనీ, మిథిలానగర్, బీజేఆర్ నగర్‌లపై పంజా విసిరింది. ఆ నాలుగు చోట్ల ఉన్న ఏడు నిర్మాణాలను కూల్చి వేసింది. అప్పటివరకు ఆ ఆపరేషన్లు జీహెచ్ఎంసీ వరకే పరిమితం అయ్యాయి. తర్వాత ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) వరకు పరిధిని విస్తరించడమే కాకుండా హైడ్రాను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం గత నెల 19న ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మరుసటి రోజే హైడ్రా కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన రంగనాథ్.. దూకుడు పెంచారు.

### మహదేవ్‌పురంలో తొలి ఆపరేషన్

గత నెల 21న మహదేవ్‌పురంలో పార్కు స్థలంలోని ఆక్రమణల తొలగింపుతో హైడ్రా ఆపరేషన్లు మొదలయ్యాయి. ఇలా శనివారం వరకు 18 చోట్ల ఉన్న 158 అక్రమ నిర్మాణాలను తొలగించింది. మొత్తం 43.94 ఎకరాల మేర ప్రభుత్వ భూములు, చెరు వులు పరిరక్షించింది. వీటిలో పలువురు వీఐపీలతో పాటు బడా రియల్టర్లకు చెందినవీ ఉన్నాయి. హైడ్రా ఏర్పాటై నెల రోజులు దాటినా ఇప్పటివరకు దానికి అదనంగా ఒక్క పోస్టును కానీ సిబ్బందిని కానీ కేటాయించలేదు. దీంతో ఇప్పటివరకు కేవలం ఈవీడీఎం, జీహెచ్ఎంసీలోని టౌన్ ప్లానింగ్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసుల సహకారంతోనే కార్య కలాపాలు సాగిస్తోంది. దీనికోసం ప్రతిపాదించిన అదనపు సిబ్బందితో పాటు ప్రత్యేక పోలీస్‌స్టేషన్‌ను కేటాయిస్తే మరిన్ని మంచి ఫలితాలు ఉంటాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. హైడ్రా షాక్ తగిలిన వారిలో సినీ నటుడు అక్కినేని నాగార్జునతో పాటు ప్రో కబడ్డీ యజమాని అనుపమ, కావేరీ సీడ్స్ యజమాని భాస్కరరావు, మంథని బీజేపీ నేత సునీల్‌రెడ్డి, బహదూర్‌పుర ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్, ఎంఐఎం ఎమ్మెల్సీ మహ్మద్ మీర్జా, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ (ఈయనపై కేసు నమోదైంది), చింతల్‌కు చెందిన బీఆర్ఎస్ నేత రత్నాకరం సాయిరాజు, కాంగ్రెస్ నేత పల్లంరాజు సంబంధీకులు ఉన్నారు.

### హైడ్రా కూల్చివేతల్లో కీలకమైనవి..

మహదేవ్‌పురంపార్క్ స్థలంలోని నిర్మాణం భూదేవిహిల్స్‌లో చెరువులను ఆక్రమించి చేపట్టిన ఐదు నిర్మాణాలు గాజులరామారంలోని చింతల్‌చెర్వులో ఉన్న 54 నిర్మాణాలు నందగిరి హిల్స్ పార్కులో 16 నిర్మాణాలు రాజేంద్రనగర్‌లోని బుమ్‌రాఖ్ దౌలా లేక్ లోని 45 నిర్మాణాలు ఖానాపూర్, చిల్కూరుల్లోని గండిపేట చెరువులో ఉన్న 24 నిర్మాణాలు తమ్మిడికుంట చెరువులోని ఎన్-కన్వెన్షన్‌తో పాటు ఇతర నిర్మాణాలు ఫుట్‌పాత్‌లు, నాలాలపైన, ప్రభుత్వ స్థలా ల్లోని అక్రమ నిర్మాణాలు

# బ్రహ్మకుమారీస్ బాటలోనే ప్రభుత్వం

బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ ద్విదశాబ్ది ఉత్సవాల్లో సీఎం రేవంత్‌రెడ్డి

యువత నైపుణ్యాభివృద్ధికి స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం




హైదరాబాద్/గచ్చిబౌలి: ఆధ్యాత్మిక చింతనతోపాటు సమాజంలో పేరుకుపోయిన రుగ్మతలను తొలగించేందుకు 'బ్రహ్మకుమారీస్'సంస్థ చేస్తున్న కృషి అనుసరణీయమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బ్రహ్మకుమారీస్ బాటలోనే తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన చెప్పారు. హైదరాబాద్ గచ్చి'చిలిలోని బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ ద్విదశాబ్ది ఉత్సవాలకు సీఎం రేవంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శాంతిసరోవర్ ఆధ్వర్యంలో 'డ్రగ్స్ ఫ్రీ సొసైటీ, రైతులకు లాభసాటి వ్యవసాయం, దివ్యాంగులకు చేయూత, యువతకు ఉపాధికి సంబంధించిన నాలుగు సామాజిక ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ శాంతి సరోవర్ హైదరాబాద్‌లో ఉండటం భాగ్యనగర కీర్తిని ఇనుమడింపజేస్తుందని పేర్కొన్నారు. నేటి యువతరాన్ని పట్టి పీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారి సహా ఇతర చెడు అలవాట్లను తొలగించి వారిలో నూతనోత్తేజాన్ని నింపి దేశం కోసం ఉపయోగపడేలా బ్రహ్మకుమారీస్ సంస్థ కృషి చేస్తుండటం అభినందనీయమన్నారు. ప్రపంచవ్యాప్తంగా శాంతిస్థాపన కోసం సైతం ఈ సంస్థ కృషి చేస్తోందని కొనియాడారు.

### డ్రగ్స్‌రహిత తెలంగాణ కోసం ప్రయత్నిస్తున్నాం

తెలంగాణలో డ్రగ్స్ అనే పదం వింటేనే భయపడే లా డ్రగ్స్ నిర్మూలనకు నార్కోటిక్స్ టీమ్‌ను ఏర్పా టు చేసినట్లు సీఎం రేవంత్ తెలిపారు. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా రూ. 2 లక్షల రుణమాఫీ చేసినట్లు చెప్పారు. దేశంలోనే రూ. 31 వేల కోట్ల మేర రైతు రుణమాఫీ చేసి తమది రైతు ప్రభుత్వమని నిరూపించుకున్నామన్నారు. యువతలో నైపుణ్యాభివృద్ధి కోసం ఆనంద్ మహీంద్రా చైర్మన్‌గా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించబోతున్నట్లు సీఎం వివరించారు. ముచ్చెర్లలో అభివృద్ధి చేసే ఫ్యూచర్ సిటీలోనే ఈ వర్సిటీ ఉంటుందన్నారు.

### శాంతి సరోవర్ లీజును పునరుద్ధరిస్తాం

తెలంగాణ ప్రభుత్వానికి బ్రహ్మకుమారీస్ మార్గదర్శులని.. హైదరాబాద్‌లోని శాంతి సరోవర్‌కు ప్రభుత్వం అండగా ఉంటుందని రేవంత్ చెప్పారు. శాంతి సరోవర్ లీజు గడువు ముగియనున్నందున పునరుద్ధరించి వారికి అన్నివిధాలా సహకరిస్తామని ప్రకటించారు. మౌంట్ అబూ తర్వాత తెలంగాణ లో శాంతి సరోవర్ ఉండటం రాష్ట్రానికి ఎంతో గర్వకారణమన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలోని చెడును తొలగించడానికి బ్రహ్మకుమారీస్ ఎంతగానో కృషి చేస్తున్నారని కొనియాడారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఆధ్యాత్మిక రాజధానిగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడంలో బ్రహ్మకుమారీస్ సంస్థ తోడ్పడుతోందన్నారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు మృత్యుంజయ (మౌంట్ అబూ), కుల్‌దీప్ దీదీ, సంతోష్ దీదీ, మంజు, జస్టిస్ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# యూటర్న్ మోదీ!



న్యూఢిల్లీ, ఆగస్టు 25: ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం కొత్తగా ప్రకటించిన 'యూనిఫైడ్ పెన్షన్ స్కీం(యూపీఎస)'ను కాంగ్రెస్ ఎద్దేవాచేసింది. ఈ యూపీఎసలో 'యూ' అంటే మోదీ ప్రభుత్వ యూటర్న్‌లు అని అర్థమని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే వ్యాఖ్యానించారు. ఆదివారం ఆయన 'ఎక్స్'లో స్పందించారు.జూన్ 4 (ఎన్నికల ఫలితాల రోజు) తర్వాత ప్రధాని మోదీ అహంభావంపై ప్రజాధికారం విజయం సాధించిందన్నారు. దీర్ఘకాలిక కేపిటల్ గెయిన్/ఇండెక్సేషన్, వక్ఫ్ బిల్లును జేపీసీకి పంపడం, బ్రాడ్‌కాస్ట్ బిల్లు, సివిల్స్‌లో లేటరల్ ఎంట్రీపై కేంద్రం వెనక్కి తగ్గడాన్ని ప్రస్తావించారు. 'ఈ నిరంకుశ ప్రభుత్వం నుంచి 140 కోట్ల మంది భారతీయులను కాపాడేందుకు.. అది జవాబుదారీతనంతో వ్యవహరించేలా ఒత్తిడి కొనసాగిస్తాం' అని పేర్కొన్నారు. కాగా.. కొత్త యూపీఎస్ స్కీంను దళితులు, గిరిజనులు, ఓబీసీలపై దాడిగా ఏఐసీసీ మీడియా-పబ్లిసిటీ విభాగం అధిపతి పవన్ ఖేరా అభివర్ణించారు. 'పలు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వుడు కేటగిరీ వారికి వయోపరిమితి 40 ఏళ్లుగా ఉంది. యూపీఎససీలో 37 ఏళ్లు మాత్రమే. యూనిఫైడ్ పెన్షన్ స్కీం ప్రకారం.. పూర్తి పెన్షన్ అందాలంటే ఉద్యోగి 25 ఏళ్ల సర్వీసు పూర్తిచేసుకోవాలి. ఈ పరిస్థితిలో ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీలకు ఈ సౌకర్యం ఎలా లభిస్తుంది' అని ప్రశ్నించారు. అయితే కాంగ్రెస్ పార్టీకే చెందిన 'ప్రొఫెషనల్స్ కాంగ్రెస్' చైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి ఆయనతో విభేదించారు. కొత్త స్కీంను ఆయన స్వాగతించారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com